www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -102 సోమవారం 27 జులై 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# దేశ భవిష్యత్‌కు యువశక్తే పునాది

## - జై జవాన్ - జై కిసాన్ -జై యువ అని నినదించండి

**● లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తి వయస్సు 21 ఏండ్లకు తగ్గించాలి ● తీర్మానాన్ని ఉభయ సభల్లో అమోదించి కేంద్రానికి పంపిస్తాం ● ఢిల్లీ ఉద్యమ బాధిత కుటుంబాలకు సాయం అందించాలి : జాతీయ మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్,జూలై 26 (ప్రజావినికిడి):** :: యువశక్తే దేశ భవిష్యత్‌కు పునాదిగా నిలుస్తుందని, అందుకే 'జై జవాన్ - జై కిసాన్ - జై యువ' అని నినదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్ నిర్మాణంలో యువతను మరింత భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభ్రిపాయపడ్డారు. శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తుల కనిష్ఠ వయోపరిమితి ని 25 ఏండ్ల నుంచి 21 ఏండ్లకు తగ్గించేలా రాజ్యాంగ సవరణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. జాతీయ మీడియా ప్రతినిధులు ఆదివారం హైద రాబాద్‌లో ఆయనను కలిసిన సందర్భంలో పలు విషయాల పై స్పందించారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో నాయకత్వ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్న యువతకు, అదేస్థాయిలో



రాజకీయ వ్యవస్థలోనూ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇటీవల నిర్వహించిన సీబీఎస్‌ఈ, నీట్, నెట్ తదితర జాతీయ స్థాయి పరీక్షల మిగతా2లో...

# వీర జవాన్ల త్యాగం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం: ప్రధాని మోడీ



**హైదరాబాద్,జూలై 26 (ప్రజావినికిడి):** ::కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు ఘన నివాళులర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ప్రధాని మోడీ స్పందించారు. "కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారతదేశాన్ని రక్షించడంలో మన వీర సైనికులు చూపిన అసాధారణ ధైర్యసాహసాలకు, అంకితభావానికి దేశం యావత్తూ కృతజ్ఞతలు తెలుపుతోంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ మిగతా2లో...

# కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి బాధ్యతల స్వీకారం



**న్యూఢిల్లీ,జూలై 26 (ప్రజావినికిడి)::** కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. నీట్ పేపర్ లీక్ కు వ్యతిరేకంగా 36 రోజులుగా విద్యార్థుల చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ శనివారం కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామా చేసిన కాసేపట్లోనే ప్రహ్లాద్ జోషికి ఈ శాఖను అప్పగించారు. ఆదివారం బాధ్యతలు మిగతా2లో...



# బాలకృష్ణను పరామర్శించిన బాబు..

**హైదరాబాద్,జూలై 26 (ప్రజావినికిడి)::** నగరంలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ (ఎఐజి) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రముఖ నటుడు, హిందూపురం ఎంఎల్ఎ నందమూరి బాలకృష్ణను ఎపి సిఎం చంద్రబాబు ఆదివారం పరామర్శించారు. గత వారం సినిమా షూటింగ్‌లో గాయపడిన బాలకృష్ణకు మిగతా2లో...

# పరీక్షా విధానంలో సంస్కరణలకు.. హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్

**నందన్ నిలేకణి నేతృత్వంలో ఏర్పాటు.. ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటన**

**టాస్క్‌ఫోర్స్‌లో ఇస్రో మాజీ చీఫ్ సోమనాథ్ సహా ఐదుగురు సభ్యులు**

**న్యూఢిల్లీజూలై 26:** పదేపదే ప్రశ్నపత్రాలు లీక్ అవుతుండడంపై విద్యార్థి లోకం గళమెత్తుతుండడంతో.. పరీక్షా విధానంలో సంస్కరణల దిశగా కేంద్రం కీలక ముందడుగు వేసింది. ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు, ఆధార్ రూపకర్త నందన్ నిలేకణి నేతృత్వంలో ఈ అంశంపై హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఇన్‌స్టాగ్రామ్ వీడియో ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. దేశ పరీక్షా వ్యవస్థను మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా, టెక్నాలజీ ఆధారిత వ్యవస్థగా మార్చడానికి తీసుకోవాల్సిన చర్యలను ఈ టాస్క్‌ఫోర్స్ సిఫారసు చేస్తుందని పేర్కొన్నారు. 2లో...




# సర్ ఫారం తిరిగివ్వకుంటే ఓటు గల్లంతే!

**ఎన్యూమరేషన్ పత్రాల పూరింపులో ఇక్కట్లు**

**కొనసాగుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియ**

**శాశ్వత వలస, మరణించిన వారి ఓట్ల తొలగింపు**

**ఆగస్టు 3లోగా పూర్తి చేసేందుకు ఈసీ కసరత్తు**



**హైదరాబాదజూలై 26 (ప్రజావినికిడి)::**ఎన్యూమరేషన్ ఫారాలు పూరించి ఎన్నికల సంఘం నియమించిన బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓ) తిరిగివ్వకుంటే ఓటు గల్లంతు కానుంది. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ఫారాల పూరింపును కొంత సడలించింది. వివరాలు నింపేందుకు ఏవైనా సమస్యలున్నట్లయితే కేవలం మూడో మిగతా2లో...



# ఆదిలాబాద్ ఎయిర్‌ఫీల్డ్‌కు గ్రీన్ సిగ్నల్

**రూ.2,278.14 కోట్లతో 2,009.23 ఎకరాల్లో ఏర్పాటు :**

**ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**హైదరాబాద్,జూలై 26 (ప్రజావినికిడి):** : ఉత్తర తెలంగాణకు గేమ్‌చేంజర్‌గా మారనున్న ఆదిలాబాద్ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌కు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా పరమైన అనుమతి ఇచ్చిందని రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రూ.2,278.14 కోట్లతో నిర్మించనున్న ఎయిర్‌ఫీల్డ్‌కు అవసరమైన 2,009.23 ఎకరాల భూమిని సేకరించనున్నట్టు పేర్కొన్నారు. ఇందులో 1,609.23 ఎకరాలు భారత వైమానిక దళం (ఐఏఎఫ్) అవసరాల కోసం, 400 ఎకరాలు సివిల్ ఏవియేషన్ ఎన్‌క్లేవ్, ఎంఆర్ఓ కార్గో టెర్మినల్, హ్యాంగర్లు, భవిష్యత్ విస్తరణ అవసరాల కోసం కేటాయించనున్నట్టుమిగతా2లో...

# వైసీపీ విధానాలను ఎండగట్టండి

**నేటి నుంచి ఇంటింటికీ టీడీపీ**

**ఆ పార్టీ విధ్వంసకర పద్ధతులను ప్రజలకు వివరించండి**

**నాడు ఓట్లేయాలని ఇంటింటికీ వెళ్లి కోరాం**

**నేడు హామీలను నెరవేరుస్తున్నామని చెబుదాం**

**ప్రజాప్రతినిధులు, పార్టీ యంత్రాంగమంతా పాల్గొనాలి**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలూ గెలవాలి**

**పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు పిలుపు**

**అమరావతి, జూలై 26 (ప్రజావినికిడి):**

గొడ్డలి పార్టీ విధానాలు, తప్పుడు పద్ధతులను ప్రజల్లో ఎండగట్టాలని టీడీపీ శ్రేణులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఘోర ఓటమి చెందినా ఇప్పటికీ సమాజంలో చిచ్చు రాజేస్తోందని మండిపడ్డారు. గొడ్డలి పార్టీ విధ్వంసకర విధానాలను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలన్నారు. ప్రజలతో నిత్యం మాట్లాడుతూ ఉంటే గొడ్డలి పార్టీ కుట్రలను బహిర్గతం చేయవచ్చన్నారు. నిరంతరం ప్రజల్లో ఉండడాన్ని బాధ్యతగా తీసుకోవాలని, ఇది అగ్రస్థాయి మొదలుకుని క్షేత్రస్థాయి నేతల వరకు వర్తిస్తుందని స్పష్టం చేశారు.మిగతా2లో...



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# దేశ భవిష్యత్‌కు యువశక్తే పునాది

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహణలో తలెత్తిన సమస్యలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు, వారి కుటుంబాల ప్రయోజ నాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆందోళనల సందర్భంగా నమోదైన కేసులను సమీక్షించడంతో పాటు నష్టపోయిన కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. నేటి యువత 21 ఏండ్ల వయస్సులోనే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా సేవలందిస్తోందని, స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా బాధ్యతలు నిర్వహిస్తోందన్నారు. ప్రపంచస్థాయి సంస్థలకు సైతం నాయకత్వం వహిస్తోందని వెల్లడించారు. సాంకేతిక, పరిపాలనా, వ్యాపార రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్న యువతకు చట్టసభల్లోనూ తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు వయస్సును 21 నుంచి 18 ఏండ్లకు తగ్గించిన విషయాన్ని, 73వ, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయస్సును 21 ఏండ్లకు సవరించిన విషయాన్ని సీఎం ప్రస్తావించారు. అదే స్ఫూర్తితో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయస్సును 25 నుంచి 21 ఏండ్లకు, శాసనమండలి, రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయస్సును 30 నుంచి 25 ఏండ్లకు తగ్గించాలని ప్రతిపాదించారు. ఈ అంశంపై సమగ్ర చర్చ నిర్వహించేందుకు ఆగస్టు నెలలో తెలంగాణ శాసనసభ, శాసనమండలి సంయుక్త సమావేశాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. అన్ని రాజకీయ పక్షాల అభిప్రాయాలను స్వీకరించిన అనంతరం పోటీ వయోపరిమితి తగ్గింపును కోరుతూ అధికారిక తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన, పార్లమెంట్ సీట్ల పెంపుదల, మహిళా రిజర్వేషన్ వంటి అంశాలతో పాటు ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయోపరిమితి తగ్గింపు అంశాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో యువత పాత్రను మరింత విస్తరించడం దేశ భవిష్యత్‌కు అవసరమని ఆయన తెలిపారు.

# పరీక్షా విధానంలో సంస్కరణలకు.. హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్

(మొదటి పేజీ తరువాయి)

నీట్ పేపర్ లీక్ అనంతరం విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని గుర్తుచేసిన ప్రధాని.. సంస్కరణల ద్వారా పరీక్షా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తామని చెప్పారు. "విద్యార్థుల సంక్షేమం కోసం భారత ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు తీసుకుంది. స్టూడెంట్స్ భవిష్యత్తుతో ఆడుకున్నవారు ఇప్పటికే జైళ్లలో మగ్గుతున్నారు. ఇప్పటికే మేం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేశాం. సోమవారం పార్లమెంటులో.. అత్యంత కఠినమైన నిబంధనలతో కొత్త చట్టం తెచ్చేందుకు సిద్ధమవుతున్నాం" అని మోదీ తాజా వీడియో సందేశంలో వివరించారు. ప్రభుత్వం తక్షణ చర్యల గురించి మాత్రమే కాకుండా.. దీర్ఘకాలంలో చేపట్టాల్సిన సంస్థాగత సంస్కరణల దిశగా కృషి చేస్తోందని చెప్పారు. "మనం భవిష్యత్తు గురించి కూడా ఆలోచించాలి. మన పరీక్షా వ్యవస్థ విశ్వసనీయంగా, పారదర్శకంగా ఉండాలి. టెక్నాలజీని గరిష్ఠంగా వినియోగించుకోవాలి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని.. అంతర్జాతీయంగా పేరొందిన సాంకేతిక నిపుణుడు నందన్ నిలేకనీ నేతృత్వంలో పరీక్షావిధానంలో సంస్కరణల నిమిత్తం ఒక హై-పవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని మేం నిర్ణయించాం" అని మోదీ పేర్కొన్నారు. భవిష్యత్తులో నిర్వహించే పరీక్షల విశ్వసనీయతను మరింత మెరుగుపరచేందుకు.. ఆ టాస్క్‌ఫోర్స్ చేసే సిఫారసులను వీలైనంత త్వరగా అమలుచేస్తామన్నారు. కాగా.. మోదీ ప్రకటించిన హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌పై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ఇది పేపర్‌లీక్ విషయంలో దారుణంగా దెబ్బతిన్న ప్రధాని మోదీ ఇమేజ్‌ని బాగుచేసుకునేందుకు చేస్తున్న హై-పవర్డ్ ప్రయత్నం అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ ఎద్దేవా చేశారు. 2024 జూన్‌లో సైతం.. నీట్ సహా పలు పరీక్షల నిర్వహణలో విఫలమైన మోదీ సర్కారు డాక్టర్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలో ఒక హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. మళ్లీ 2026 జూలైలో కూడా నీట్ సహా పలు పరీక్షల నిర్వహణలో విఫలమై హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను నియమించిందంటూ మోదీ సర్కారు వైఫల్యాలపై 'ఎక్స్' వేదికగా ధ్వజమెత్తారు. రాధాకృష్ణన్ కమిటీ చేసిన 101 సిఫారసులను మోదీ సర్కారు ఇంకా అమలు కూడా చేయకముందే కొత్త కమిటీ వచ్చిందని వ్యంగ్యంగా అన్నారు. 2024, 2026 నడుమ మోదీ సర్కారు ఎన్‌టీఏకు ఫుల్‌టైమ్ డైరెక్టర్ జనరల్‌ను కూడా నియమించలేకపోయిందని దుయ్యబట్టారు.

దేశంలో యువతీ యువకులంతా ఆత్మవిశ్వాసం, ఆత్మనిర్భరతతో సాధికారత సాధించేలా చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని మోదీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం 'మై భారత్' ద్వారా చేపట్టిన వికసిత్ వైబ్రెంట్ విలేజ్ కార్యక్రమానికి ఎంపికైన 400 మంది యువతతో ప్రధాన మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదివారం మాట్లాడారు. నేటి యువతలో ఒంటరిగా (సోలో) ప్రయాణించడం ఓ ట్రెండ్‌గా మారుతోందని మోదీ అన్నారు. ఓ వ్యక్తి ప్రపంచంతోపాటు తనని తాను తెలుసుకునేందుకు సోలో ట్రావెలింగ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఒంటరిగా ప్రయాణం మొదలుపెట్టిన మీరంతా ఓ కుటుంబం అయ్యారని వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న యువతను ఉద్దేశించి అన్నారు.

# సర్ ఫారం తిరిగివ్వకుంటే ఓటు గల్లంతే!

(మొదటి పేజీ తరువాయి)

కాలంలో ప్రస్తుత చిరునామా రాసి ఇవ్వాలని సూచిస్తోంది. అసంపూర్తి వివరాలకు సంబంధించి ఎన్నికల సంఘం ఇచ్చే నోటీసుకు నిర్దేశించిన ఏదేని ఐడీ కార్డుతో బదులివ్వడం ద్వారా ఓటు హక్కును ఇక్కడే ఉంచుకునే అవకాశం ఉంటుంది. వివరాలను నింపలేక ఎన్యూమరేషన్ ఫారాలు పూరించి ఎన్నికల సంఘం నియమించిన బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌ఓ) తిరిగివ్వకుంటే ఓటు గల్లంతు కానుంది. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ఫారాల పూరింపును కొంత సడలించింది. వివరాలు నింపేందుకు ఏవైనా సమస్యలున్నట్లయితే కేవలం మూడో కాలంలో ప్రస్తుత చిరునామా రాసి ఇవ్వాలని సూచిస్తోంది. అసంపూర్తి వివరాలకు సంబంధించి ఎన్నికల సంఘం ఇచ్చే నోటీసుకు నిర్దేశించిన ఏదేని ఐడీ కార్డుతో బదులివ్వడం ద్వారా ఓటు హక్కును ఇక్కడే ఉంచుకునే అవకాశం ఉంటుంది. వివరాలను నింపలేక ఎన్యూమరేషన్ ఫారాన్ని ఇంట్లోనే ఉంచుకుంటే మాత్రం ఓటు రద్దవుతుందనే విషయాన్ని అధికారులు గుర్తుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓటరు నమోదు పత్రాలు నింపడానికి సహాయ పడేందుకు ఎన్నికల సంఘం కొత్తగా మరిన్ని హెల్ప్‌లైన్లను ఏర్పాటు చేసింది. **బీఎల్‌ఓల ఇక్కట్లు....** ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో బాగంగా పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ పత్రాలను తిరిగి సేకరించేందుకు పలుచోట్ల బీఎల్‌ఓలు అవస్థలు పడుతున్నారు. చిరునామాలు మారడం, పట్టణాల్లో ఓటు హక్కు ఉన్నవారికి గ్రామాల్లోనూ ఉండడం వంటి కారణాలతో ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఆరా తీస్తున్నా, కొందరి ఓటర్ల ఆచూకీ లభించడం లేదు. రెండు ప్రాంతాల్లో ఓట్లు ఉన్నవారు పట్టణాల్లో ఓటును వదిలిం చుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే వారు స్వగ్రా మాల్లో ఎన్యూమరేషన్ పత్రాలను తీసుకున్నారు. దీంతో వారు తిరిగి బీఎల్‌ఓలకు పత్రాలను సమర్పించడం లేదు. మృతులు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లను తొలగిస్తున్నారు. గ్రామాలను వదిలి వెళ్లిన జాబితాను ప్రత్యేకంగా తయారు చేస్తున్నారు. అందుబాటులో లేని ఇంటి ఓనర్లను ఫోన్లో సంప్రదిస్తున్నారు. కొంతమంది సమయం ఉంది కదా! అని దాట వేస్తుండగా, మరికొందరి ఫోన్లు పని చేయక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో పక్కింటి వారితో మాట్లాడి స్థానికంగా ఉండటం లేదని వివరాలు నమోదు చేసుకుం టున్నారు. ఆగస్టు 3తో గడువు ముగుస్తుండటంతో అధికార యంత్రాంగం పూర్తిగా సర్ ప్రక్రియపైనే దృష్టి పెట్టింది. **తేల్చుకోని డబుల్ ఓటర్లు** హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో నివసిస్తున్న వారిలో కొంతమందికి గ్రామాల్లోనూ ఓట్లున్నాయి. అక్కడే ఉంచుకోవాలా? ఇక్కడ కొనసాగించాలా? అనే మీమాంసలో ఉన్నారు. గ్రామాల్లో భూములు, ఇండ్లు ఉన్నవారు అక్కడి జాబితాల్లోనే పేర్లు ఉంచేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు సమాచారం. వీరందరికీ నగరంలో ఎన్యూమరేషన్ ఫారాలు అందించగా తిరిగి అప్పగించాలని కోరుతున్నప్పటీ పట్టించుకోవట్లేదు. సంబంధిత బీఎల్‌వోలకు అప్పగించి ఎక్కడ నమోదు చేసుకున్నారో చెబితే ఆ విషయాన్ని 'సర్'లో నమోదు చేస్తామని ఎన్నికల సంఘం చెబుతున్నా పట్టించుకోవడం లేదు. ఫలితంగా ఫారాల అందజేత కార్యక్రమం నగరాల్లో మందకొడిగా సాగుతోంది. **బూత్‌ల వారీగా డిజిటలైజేషన్...** రాష్ట్ర వ్యాప్తంగా బూత్‌ల వారీగా బీఎల్‌ఓలు ఓటర్లకు సంబంధించిన వివరాలను డిజిటలైజ్ చేస్తున్నారు. ప్రతి రోజు తమకందిన ఎన్యూమరేషన్ ఫారాలను నమోదు ఎన్నికల సంఘం వెబ్‌సైట్లో నమోదు చేసి వివరాలను పై అధికారులకు నివేదిస్తున్నారు. అందుబాటులో లేని, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన, మృతిచెందిన వారి వివరాలను పొందుపర్చి, తొలగింపు జాబితాలో చేరుస్తున్నారు. ఓటర్లు పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో తిరిగి సమర్పించకపోవడంతో డిజిటలైజేషన్ ప్రక్రియ మందకొడిగా సాగుతోంది.

# ఎపిలో రోజురోజుకూ పెరుగుతున్న కరోనా కేసులు..

**హైదరాబాద్,జూలై 26 (ప్రజావినికిడి)::**ఎపిలో కరోనా వైరస్ పాజిటివ్ కేసులు రోజు రోజుకూ ఎక్కువవుతున్నాయి. ఇప్పటి వరకూ అందని అధికారిక లెక్కల ప్రకారమే 39 కేసులు నమోదయ్యాయి. అయితే అనధికారికంగా మరికొన్ని కేసులుండవచ్చు. ఎపిలో రోజురోజుకు పెరుగుతున్న కరోనా కేసులు పెరుగుతుండటంతో జనంలో ఆందోళన వ్యక్తమవుతుంది. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా మరో ఏడు కరోనా కేసులు నమోదు కావడంతో కరో నా వైరస్ వేగంగా విస్తరిస్తుందని వైద్య నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు.అయితే ఈ వేరియంట్ అంత ప్రమాదకరం కాదని, భయపడా ల్సిన అవసరం లేదని, అనవసర ఆందోళన చెందవద్దని సూచిస్తున్నారు. ఒమిక్రాన్ వేరియంట్ వైరస్ కావడంతో జలుబు, దగ్గు, జ్వరం, గొంతు నొప్పితో బాధపడుతున్నారు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి కోవిడ్ పరీక్షలు చేయించుకోవాలని వైద్య నిపుణులు సూచి స్తున్నారు. ఇక కరోనా వైరస్ వ్యాప్తితో ప్రభుత్వం




అప్రమత్తమయింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కోవిడ్ ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారు. అయితే చాలా మంది ఇన్ పేషెంట్లుగా చేరడం లేదని, హోం ఐసొలేషన్ లో చికిత్స పొందుతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఈ వేరియంట్ అంత ప్రమాదకరం కాదని అంటున్నారు. మృతి చెందిన నలుగురు దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారేనని అన్నారు. అయితే దీర్ఘకాలిక రోగులున్న వారు మాత్రం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలికాలం కావడంతో వైరస్ వేగంగా వి జృ ం భి ం చ డా ని కి అవకాశాలను కొట్టి పారేయలేమని వైద్య నిపుణులు చెబుతున్నారు. అందుకే బయటకు వెళ్లినప్పుడు విధిగా మాస్క్ లను ధరించాలని, బయట నుంచి వచ్చిన తర్వా త చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచిస్తున్నారు.

# వీర జవాన్ల త్యాగం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం: ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

వారు ప్రదర్శించిన సాహసం ప్రతి భారతీయుడికి గర్వకారణం. వారి అచంచలమైన దేశభక్తి, కర్తవ్యనిష్ఠ భావితరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని ప్రధాని పేర్కొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి బాధ్యతల స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

స్వీకరించిన అనంతరం ప్రహ్లాద్ జోషి సోషల్ మీడియాలో స్పందించారు. 'కేంద్ర విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాను. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు. వినయంతో, కర్తవ్య నిష్ఠతో ఈ బాధ్యతను స్వీకరిస్తున్నాను' అని పేర్కొన్నారు. కర్నా టకకు చెందిన ప్రహ్లాద్ జోషి ధార్వాడ్ లోక్‌సభ స్థానం నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలుపొందారు. గతంలో పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు, గనుల శాఖల మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖ పునరుత్పాదక ఇంధన శాఖల మంత్రిగా ఉన్నారు. ఇక నుంచి విద్యా శాఖ అదనపు బాధ్యతలను కూడా నిర్వర్తించనున్నారు.

# బాలకృష్ణను పరామర్శించిన బాబు..

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల మోకాలికి విజయవంతంగా శస్త్రచికిత్స జరిగిన విషయం విదితమే. ఈ సందర్భంగా చంద్రబాబు తన బావమరిది అయిన బాలకృష్ణ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన ఎంత వేగంగా కోలుకుంటున్నదీ వాకబు చేశారు.అనంతరం వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడి బాలకృష్ణకు అందిస్తున్న చికిత్స, తదుపరి పునరావాస ప్రణాళికల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ ఆరోగ్యం నిలకడగా ఉందని, నిపుణుల బృందం పర్య వేక్షణలో ఉన్నారని పేర్కొన్నాయి. మరికొన్ని రోజుల పాటు విశ్రాంతి అవసరమని వైద్య బృందం స్పష్టం చేసిం ది. వైద్యుల సూచనల మేరకు త్వరలోనే బాలకృష్ణ డిశ్చార్జ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. సంపూర్ణ ఆరోగ్యంతో బాల కృష్ణ తిరిగి ఇంటికి చేరుకోవాలని, మళ్లీ ఎప్పటి లాగే షూటిం గ్‌లలోనూ, ప్రజా సేవలోనూ వేగంగా పాల్గొనాలని అభిమానులు సామాజిక మాధ్య మాల వేదికగా ఆకాంక్షిస్తున్నారు.

# ఆదిలాబాద్ ఎయిర్‌ఫీల్డ్‌కు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. రహదారుల మళ్లింపు, 765 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్ల తరలింపు, వాగుల మళ్లింపు, మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ల మార్పు, విద్యుత్ స్తంభాల తొలగింపు వంటి అన్ని అనుబంధ పనులకు అవసరమైన నిధులను కూడా పరిపాలనా అనుమతిలో భాగంగా కేటాయించినట్టు తెలిపారు. భారత వైమానిక దళం, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా అభివృద్ధి చేయనున్న ఈ ఎయిర్‌ఫీల్డ్ వల్ల ఉత్తర తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులు, కార్గో రవాణా, పర్యాటకం, రక్షణ రంగాలకు ఊతం లభించడంతో పాటు వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. భూసేకరణతో పాటు రహదారులు, విద్యుత్ లైన్లు, ఇతర మౌలిక వసతుల మార్పిడి పనులను ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్టు వెంకటరెడ్డి తెలిపారు.

# ఇది ఆరంభమే...

**న్యూఢిల్లీ, జూలై 26 ( (ప్రజావినికిడి): ::** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 'కాక్రోచ్ జనతా పార్టీ'(సీజేపీ)గత 37 రోజులుగా నిర్వహిస్తున్న దీక్షను విరమించింది. అనంతరం సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆదివారం ఉదయం ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. తనకు టైఫాయిడ్ సోకడంతో పాటు జ్వరం 101 డిగ్రీలకు చేరడంతో చివరిరోజు నిరసనకారులను వ్యక్తిగతంగా కలువలేకపోయానని, ఇందుకు క్షమించాలని కోరారు.దేశం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకూ, మద్దతుదారులకూ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విమర్శల వల్లే మరింత మెరుగయ్యామని, ఇది ఆరంభం మాత్రమేనని, సీజేపీ ప్రయాణం ముందుకు సాగుతుందన్నారు. సీజేపీ ముఖ్యప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ ఢిల్లీతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు.

# వైసీపీ విధానాలను ఎండగట్టండి

(మొదటి పేజీ తరువాయి)

రెండేళ్ల కూటమి పాలనపై సోమవారం నుంచి 45 రోజుల పాటు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం చేపట్టనున్న సందర్భంగా చంద్రబాబు పార్టీ నాయకులతో ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రెండేళ్ల పాలనపై చేపట్టాల్సిన ఇంటింటి ప్రచారం, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలపై పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. 'ఓట్లేయాలని ఎన్నికల సమయంలో ఇంటింటికీ వెళ్లి చెప్పారు.ఇచ్చిన హామీలను వివరించారు. అదే విధంగా ఇప్పుడు కూడా ప్రతి ఇంటికి వెళ్లి మేమిచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పాలి. ప్రజలు ఏమైనా అనుమానాలు వ్యక్తం చేస్తే వాటిని నివృత్తి చేయాలి. వారికి అర్థమయ్యేలా వివరించాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. గత ఎన్నికల్లో చరిత్రాత్మకమైన విజయాన్ని ప్రజలు అందించారని, ప్రజల ఆశీర్వాదం వల్లే సీట్లలుఖ 94 స్ట్రైక్ రేటువీ, 57 ఓట్లు సాధించగలిగామని అన్నారు. ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు సీరియ్‌సగా తీసుకోవాలని స్పష్టం చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా పార్టీ యంత్రాంగం మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొనాలని చెప్పారు. 'కూటమి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం. కానీ ఏమరుపాటు వద్దు. ప్రజలకు నచ్చని, వారు మెచ్చని పనులు చేయకూడదు. రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం కచ్చితంగా కొనసాగాల్సిందే. ఇది ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా చెప్పాలి. యువత సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలతో పాటు యువతను గొడ్డలి పార్టీ ఏ విధంగా నిర్వీర్యం చేసిందనే అంశాలను వివరించాలి. యువత భవితకు, వాళ్ల ఆలోచనలకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి' అని కోరారు.

'వైసీపీ ప్రభుత్వం చేసిన ఘోర తప్పిదాలు, విధ్వంసం వల్ల 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయింది. టీడీపీ సహా కూటమి పార్టీలు చేసిన పోరాటాలు, ఎన్నికల్లో అనుసరించిన వ్యూహాలతో మంచి మెజార్టీలు సాధించగలిగాం. ప్రజలకు ఉపయోగపడేలా పాలన చేపడుతున్నాం. నిరంతరం ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలూ గెలవాలి. టీడీపీ సహా కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. బూత్ కన్వీనర్లు సహా వివిధ పార్టీ హోదాల్లో పనిచేసిన వారు బాధ్యతతో పనిచేయాలి. ప్రజలు, కార్యకర్తలతో సన్నిహితంగా ఉండాలి. నాకు కావాల్సింది అనుచరులు కాదు పార్టీకి నాయకులు కావాలి. సమస్యలకు పరిష్కారం చూపగలిగే నైపుణ్యాలను అలవర్చుకోవాలి. లీడర్ షిప్ క్వాలిటీ పెంచుకోవాలి. డబ్బులు ఉన్నాయని, ఎలాగైనా గెలుస్తామనే ధీమాతో గొడ్డలి పార్టీ వ్యవహరించింది. కేవలం డబ్బులతోనే ప్రజాభిమానాన్ని పొందలేం. 2024 ఎన్నికలతో పాటు ఇటీవల జరుగుతున్న రాజకీయ పరిణామాలను గమనించాలి' అని చంద్రబాబు సూచించారు.

**విజయవంతం చేద్దాం: పల్లా**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలపై విస్తృత ప్రచారాన్ని చేపట్టాలని పార్టీ శ్రేణులకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ ప్రజాచైతన్య యజ్ఞం 45 రోజుల పాటు నిర్విరామంగా కొనసాగనుందన్నారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులందరం కలిసి విజయవంతం చేద్దామని కోరారు. సూపర్-6 హామీల అమలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థులకు అందిన లబ్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. ఒకే రాజధాని-అభివృద్ధి వికేంద్రీకరణ, ఉత్తరాంధ్ర, రాయలసీమలో జరుగుతున్న అభివృద్ధిని వివరించాలని సూచించారు.

# దళిత మహిళా జర్నలిస్టును దూషించిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు..

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రధాన అనుచరుడు ఏ.పద్మా రెడ్డి పై కేసు నమోదు..**


**ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ పేరు చెప్పుకొని బెదిరింపుల రాజకీయం.?**

**కల్తీ పనీర్ వ్యవహారాన్ని ప్రశ్నించినందుకే దాడి చేశారా.?**

**అక్రమ దందాలకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు..**

**పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి నిజానిజాలు బయటపెట్టాలని ప్రజల డిమాండ్..**





FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)
T.S.P.M. Orders 470,500

1. District Malkajgiri P.S. Kushaiguda Year 2026 FIR No. 561/2026 Date 25-07-2026
2. Acts & Section(s): 351(2) BNS,3(1)(r) SC ST POA ACT
3. a) Occurrence of Offence: Day Thursday Date & Time From 16-07-2026 14:30:00
Date & Time To Prior To Time Period
b) Information Received at P.S.: Date & Time 25-07-2026 15:30:00
General Diary Reference: Entry No 37 Date & Time 25-07-2026 15:30:00
4. Type of Information: Written
5. Place of Occurrence:
a) Distance and Direction From P.S.: 1 km, West Beat No.
b) Address Place At Murali Krishna Milk Parlour, Kushaiguda Area/Mandal Street/Village
City/District MEDCHAL MALKAJGIRI State Telangana PIN
c) In case, outside the limit of this Police Station, then
Name of P.S. District
6. Complainant / Informant:
a) Name Smt. B. Vani
b) Father's /Husband's Name Swamy
c) Date/Year of Birth Age 40 Years
d) Nationality India e) Caste
f) Passport No Date of Issue Place of Issue
g) Occupation Media Person Mobile No. 8464926265
h) Address House No H. No. 4-7-9/27/1/1, Indira Nagar Colony, Road No. 6, Nacharam Area/Mandal Uppal Street/Village Indira Nagar colony
City/District MEDCHAL MALKAJGIRI State TELANGANA PIN
7. Details of known/suspected/unknown accused with full particulars:
Serial No : 1
a) Name Padma Reddy

b) Father's /Husband's Name
c) Occupation d) Caste e) Gender Male
f) Age Nationality India
g) Address
House No Street/Village Area/Mandal
City/District State PIN
h) Phone(Off) Phone(Resi) Cell No

**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో దళిత మహిళా జర్నలిస్టును దూషించడం, బెదిరించడం వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రధాన అనుచరుడు ఎ.పద్మారెడ్డి పై "ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ" చట్టం కింద కేసు నమోదైనదని బాధితులు తెలిపారు. జర్నలిస్టు విధులు నిర్వహిస్తూ కుషాయిగూడ లోని మురళీకృష్ణ పార్లర్ లో కల్తీ పనీర్ విక్రయాల అంశాన్ని వెలుగులోకి తీసుకురావడానికి ప్రయత్నించగా, ఆమెను లక్ష్యంగా చేసుకొని అత్యంత అసభ్య పదజాలాలతో దుర్భాషలాడటంతో పాటు రిపోర్టర్లను సైతం బెదిరించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.
స్థానికంగా వినిపిస్తున్న ఆరోపణల ప్రకారం,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రధాన అనుచరుడిగా చెప్పుకునే ఎ. పద్మా రెడ్డి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేరును, అధికారంను అడ్డుపెట్టుకొని అనేక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారనే ప్రచారం సాగుతోంది. కల్తీ పనీర్ విక్రయాలపై ప్రశ్నించిన మహిళా జర్నలిస్టుపై తీవ్ర స్థాయిలో వ్యక్తిగత దూషణలకు దిగడమే కాకుండా, "రిపోర్టర్ల అంతు చూస్తా" "ముక్కు నేలకు రాయిస్తా" "పిచ్చకుంట్ల రిపోర్టర్లు" అంటూ హెచ్చరికలు చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు.
ఇదే మొదటిసారి కాదని,గతంలో కూడా ఆయనపై పలు ఆరోపణలు వచ్చినప్పటికీ ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న బేతి సుభాష్ రెడ్డి,ప్రస్తుత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇలా అధికార పార్టీ నాయకుల పేర్లు వినియోగిస్తూ స్థానికంగా సిసిఎస్(చర్లపల్లి కాలనీల సమైక్య) ని అడ్డుపెట్టుకొని అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ ఏ ఉద్యోగం చేయకుండా కేవలం సెటిల్మెంట్లే జీవనోపాధిగా చేసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారనే చర్చ ప్రజలలో కొనసాగుతోంది. వాస్తవానికి అక్రమాలకు మధ్యవర్తిగా వ్యవహరించడం వసూళ్లే ధ్యేయంగా పెట్టుకొని జీవించడం జరుగుతుందని, అయితే అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపైన బెదిరింపులకు పాల్పడుతూ వాస్తవాలను వెలుగులోకి తీసుకురాకుండా చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి పడేటట్లు చేసిండన్న విమర్శలు ఏ. పద్మా రెడ్డి పై చాలా ఉన్నాయి. ఈ ఘటన జరిగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి వారం రోజులు అయిన ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు నిన్న 25 తేదీ నాడు జర్నలిస్టు సంఘాల ఒత్తిడితో కేసు నమోదు అయ్యింది అంటే ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రభావం పోలీసు అధికారులపై ఎంత తీవ్రస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు అని జర్నలిస్టు సంఘాలు మండిపడుతున్నాయి.
కుషాయిగూడ పరిధిలో అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేని షెడ్లు, నిబంధనలకు విరుద్ధంగా బోరింగ్‌లు,ఇతర అక్రమ కార్యకలాపాలకు ఆయన పూర్తిగా సహకరిస్తున్నారనే ఆరోపణలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారాల్లో ప్రజాప్రతినిదుల పేరును ఉపయోగించి వసూళ్లు జరిగాయనే అభియోగాలు కూడా ఉన్నాయి. ఈ విషయం తెలిసి ప్రజాప్రతినిధులు కూడా మౌనంగా ఉండడం వెనుక అంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి. అధికారులు గతంలో జరిగిన విషయాలపై కూడా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.
ఒక మహిళా జర్నలిస్టు తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్న సమయంలో ఆమెపై దుర్భాషలు మాట్లాడటం, బెదిరింపులకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛను,పత్రికా స్వేచ్ఛను అవినీతి అక్రమాలు చేసేవాళ్లు అణిచివేసే ప్రయత్నాలను సహించబోమని జర్నలిస్టు సంఘాలు హెచ్చరించాయి.
ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పుకొని చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రయత్నాలు జరిగితే వాటిపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం రాజీపడకుండా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. సమాజంలో జరుగుతున్న అనేక అక్రమాలకు రాజకీయ అండ ఉందనే అనుమానాలు తొలగించాలంటే ఆరోపణలపై నిష్పక్షపాత దర్యాప్తు జరిపి, ఎవరైనా తప్పు చేసినట్లు తేలితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.
ఈ ఘటనపై నమోదైన కేసు దర్యాప్తు పారదర్శకంగా సాగి, బాధితురాలికి న్యాయం జరగడంతో పాటు భవిష్యత్తులో జర్నలిస్టులపై బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడే వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి. ఎంపల్లి పద్మా రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును దళిత మహిళా జర్నలిస్ట్ వాణి ఫిర్యాదు మేరకు నమోదు చేసినట్టు కుషాయిగూడ సిఐ ఎల్ భాస్కర్ రెడ్డి మీడియాకు తెలిపారు.

# భీమా నది గూడూరు బ్యారేజ్ వద్ద నిరసన

**పాలమూరు బీఆర్ఎస్ నేతలతో నిరసనలో పాల్గొన్న: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
కర్ణాటక ప్రభుత్వం భీమా నదిపై నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టులు, చెక్‌డ్యాంలను నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నేతలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సరిహద్దులోని భీమా నది గూడూరు బ్యారేజ్ వద్ద భారీ నిరసన చేపట్టారు. కర్ణాటక నిండింది.. తెలంగాణ ఎండింది అనే నినాదంతో సాగిన ఈ నిరసన ప్రదర్శనలో వారు మాట్లాడుతూ, కర్ణాటక ప్రభుత్వం అక్రమ ప్రాజెక్టులు, చెక్‌డ్యాంలను నిర్మిస్తుంటే రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చూస్తూ ఉన్నారే తప్ప వాటిని ఆపే ఆలోచన చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సాగునీరు,త్రాగు నీరు అందించాలనే ఆలోచన కుడా లేదని విమర్శించారు. ఈ నిరసనలో మాజీ మంత్రులు వి.శ్రీనివాస్ గౌడ్,డాక్టర్ సి.లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి,ఆల వెంకటేశ్వర్ రెడ్డి,రామ్ మోహన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ యువతను రెచ్చగొట్టి దేశంలో చిచ్చు పెట్టాలని చూస్తుంది..

**ఖబడ్దార్.. మీ ఆటలు సాగవు.. -బీజేపీ కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి**



**కొందుర్గు,(ప్రజావినికిడి):** కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం దేశంలోని యువతను రెచ్చగొట్టి,ప్రజల్లో అనవసరమైన ఉద్రిక్తతలు సృష్టించి దేశంలో చిచ్చు పెట్టాలని చూస్తోందని బీజేపీ కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి ఆరోపించారు. యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముక లాంటివారని,వారి శక్తి, సామర్థ్యాలను దేశ నిర్మాణం వైపు మళ్లించాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉందన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం యువతలో అసంతృప్తిని రెచ్చగొట్టి, రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నించడం దురదృష్టకరమని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో సమస్యలపై ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని,అయితే యువతను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రేరేపించడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. దేశ ప్రజలు ఇలాంటి రాజకీయాలను గమనిస్తున్నారని,కాంగ్రెస్ పార్టీ కుట్రలను ప్రజలు తిప్పికొడతారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, సంక్షేమం,సుపరిపాలన దిశగా ముందుకు సాగుతోందని చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి పేర్కొన్నారు. యువతకు మెరుగైన అవకాశాలు కల్పించడం,దేశ ఆర్థిక ప్రగతిని వేగవంతం చేయడం,ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలుచేపడుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీఇకనైనాబాధ్యతాయుతమైన రాజకీయాలు చేయాలని, ప్రజలను యువతను రెచ్చగొట్టే ప్రయత్నాలను మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఖబడ్దార్ కాంగ్రెస్ పార్టీ..యువతను రెచ్చగొట్టి దేశంలో చిచ్చు పెట్టాలని చూస్తే మీ ఆటలు సాగవు. దేశ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో మీ రాజకీయ కుట్రలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారు అని చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి హెచ్చరించారు.

# విక్రమ్-1 విజయ యాత్రలో కీలక పాత్ర పోషించిన షాద్ నగర్ వాసి మద్దూరి నిఖిల్..

**యువ ఏరోస్పేస్ శాస్త్రవేత్త నిఖిల్ ను అభినందించిన జాతీయ బీసీ సేన నాయకులు**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో చారిత్రక విజయాన్ని సాధించిన స్కైరూట్ ఏరోస్పేస్‌కు చెందిన విక్రమ్-1 రాకెట్ విజయయాత్రలో కీలక పాత్ర పోషించిన షాద్‌నగర్‌కు చెందిన యువ ఏరోస్పేస్ శాస్త్రవేత్త నిఖిల్ మద్దూరిని జాతీయ బీసీ సేన నాయకులు ఆదివారం షాద్‌నగర్ పట్టణంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. నిఖిల్ మద్దూరి ఐఐటీ ఖరగ్‌పూర్‌లో బీటెక్ పూర్తి చేసి,ఎరాస్మస్ ముండస్ స్కాలర్‌షిప్ ద్వారా జర్మనీలోని జూలియస్ మాక్సిమిలియన్స్ యూనివర్సిటీ,వుర్జ్‌బర్గ్, స్వీడన్‌లోని ఎల్‌టీయూలో స్పేస్‌మాస్టర్ కోర్సు అభ్యసించి డబుల్ మాస్టర్స్ డిగ్రీలు పొందారు. గతంలో భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ) లో ఏరోస్పేస్ శాస్త్రవేత్తగా పనిచేశారు. ఈ సమయంలో ఎల్‌సీఏ తేజస్ స్వదేశీ యుద్ధ విమానాలకు సంబంధించిన ప్రాజెక్టుల్లో సేవలందించారు. ప్రస్తుతం గత ఆరు సంవత్సరాలుగా స్కైరూట్ ఏరోస్పేస్‌లో జీఎన్‌సీ (గైడెన్స్, నావిగేషన్ అండ్ కంట్రోల్) ఇంజనీర్‌గా పనిచేస్తున్న నిఖిల్ మద్దూరి,విక్రమ్-1 మిషన్ కంప్యూటర్‌కు సంబంధించిన కీలకమైన రాకెట్ నావిగేషన్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించారు. రాకెట్‌లోని సెన్సార్ల నుంచి అందే సమాచారాన్ని ఉపయోగించి రాకెట్ యాటిట్యూడ్, పొజిషన్,వేగాన్ని అంచనా వేసే నావిగేషన్ వ్యవస్థ రూపకల్పనలో ఆయన కృషి విశేషంగా నిలిచింది.
యువ శాస్త్రవేత్తగా అంతరిక్ష రంగంలో నిఖిల్ మద్దూరి సాధిస్తున్న విజయాలు షాద్‌నగర్ ప్రాంతానికే కాకుండా తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని సన్మానించిన నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి దేశానికి సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జాతీయ బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు వరప్రసాద్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు సుప్ప ప్రకాష్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి,షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్యాట జయ శ్రీకాంత్,రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు గిరిబాబు,హాజీపల్లి మాజీ సర్పంచ్ సింగారం శ్రీనివాస్, భువనచంద్ర తదితరులు పాల్గొని నిఖిల్ మద్దూరిని అభినందించారు.

# గోల్కొండ శ్రీ జగదాంబిక అమ్మవారి బోనాల తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నకూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
గోల్కొండకు చెందిన రాఘవ, రాహుల్,వరుణ్ తేజ్,ఎల్ఎన్ఆర్ వారి ఆహ్వానం మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని శ్రీ జగదాంబిక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులు కృపా కరుణ కటాక్షాలతో, ఆయురారోగ్యాలతో అందరు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తొట్టెల ఊరేగింపు నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నేమూరి రాములు గౌడ్ మరియు క్యాతం అశోక్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గత సంవత్సరం షాద్ నగర్ చౌరస్తాలో మృతి చెందిన తండ్రి,కూతురుకు ఘన నివాళి..

**కీర్తిశేషులకు నివాళి పూలే- చౌరస్తా విస్తరణకు శంకుస్థాపనగా మారాలని ఆర్.ఎన్.రాము ఆకాంక్ష**



**షాద్‌నగర్,(ప్రజావినికిడి):** పట్టణ చౌరస్తాలో జరిగిన విషాద ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన కీర్తిశేషులు బి.మచ్చేందర్,కూతురు మైత్రి కి నివాళిగా పూలమాలలు అర్పించిన అనంతరం షాద్‌నగర్ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఆర్.ఎన్.రాము భావోద్వేగంగా స్పందించారు. ఈ రోజు కీర్తిశేషులకు అర్పించిన ఈ పూలే రేపటి షాద్‌నగర్ చౌరస్తా విస్తరణ పనులకు శంకుస్థాపన పూలుగా మారాలని తాను హృదయపూర్వకంగా కోరుకుంటున్నానని తెలిపారు. ఏళ్ల తరబడి ప్రమాదాలకు నిలయంగా మారిన ఈ చౌరస్తాలో ఇప్పటికే అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన,ఇకపై ఒక్క ప్రాణం కూడా బలికాకుండా ప్రభుత్వం,సంబంధిత అధికారులు విస్తరణ పనులను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.
ఇది కేవలం రోడ్డు విస్తరణ అంశం మాత్రమే కాదు.. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అత్యంత కీలకమైన సమస్య. ప్రతిరోజూ వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు,వాహనదారులు ఈ చౌరస్తా మీదుగా ప్రయాణిస్తున్నారు. ఆలస్యం జరిగే ప్రతి రోజు ప్రజల ప్రాణాలపై ముప్పు కొనసాగుతున్నట్టేఅని ఆర్.ఎన్. రాము పేర్కొన్నారు

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ బోనాల మహోత్సవం



**హిమాయత్ నగర్,(ప్రజా వినికిడి):** గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ బోనాల మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, తెలంగాణ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, బిజెపి నాయకులు పూస రాజు తదితరులు విచ్చేశారు.ప్రజా కమిటీ అధ్యక్షులు కట్ట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మామిడి సురేష్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుర్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అనందేశీ వేణు బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.


# మండలంలో క్షుద్ర పూజల కలకలం



**వాజేడు,జులై 27,(ప్రజావినికిడి):**
వాజేడు మండలం పూసూరు బ్రిడ్జి వద్ద క్షుద్ర పూజలు నిర్వహించినట్లు కనిపించే పూజా సామగ్రి గుర్తించారు.
ఈ పూజలు ఎవరు చేస్తున్నారో గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.వాజేడు నుండి పూసూరు రోడ్డులో వెళ్లిన కొందరు స్థానికులు వీటిని గుర్తించి గ్రామస్థులకు సమాచారం ఇచ్చారు.దీంతో స్థానికులు భయభ్రాంతులకు గురైన వాళ్ళు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# గుండె పోటోతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**వాజేడు,జులై 27, (ప్రజావినికిడి):**




వాజేడు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దంతులూరి విశ్వనాథ,ప్రసాద్ బాబు ఆదివారం మధ్యాహ్న సమయంలో గుండె పోటుతో కన్ను మూశారు. బంధువులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇచ్చిన సమాచారం మేరకు రాజమండ్రిలో బంధువుల వివాహ వేడుకలో హాజరు కావాలని వెళ్లగా ఆదివారం అస్వస్థతకి గురయ్యారని, అనంతరం హుటాహుటిన కాకినాడ ప్రవేటు ఆసుపత్రికి తరలించిగా చికిత్స పొందుతూ మృతి చెందారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రానికి తన స్వగ్రామమైన వాజేడుకి తన భౌతిక కాయాన్ని తీసుకవస్తారని అన్నారు.అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ వాజేడు మండలం కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకుడు నీ కోల్పోయిందని, ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని ఆయన పార్టీ కి ప్రజలకి చేసిన విశిష్టసేవలు గుర్తు చేసుకుంటూ కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆయన మరణంతో వాజేడు మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# 54 వ ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు...

**తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్, కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి..**






**కుత్బుల్లాపూర్,(ప్రజావినికిడి):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 294 డివిజన్ బహదూర్‌పల్లి గ్రీన్ హిల్స్ కాలనీ దగ్గర, నిర్వహించిన 54 వ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, 294 డివిజన్ బహదూర్‌పల్లి గ్రీన్ హిల్స్ కాలనీ వాసులు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మీడియా సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుత్బుల్లాపూర్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ,భూపతి రెడ్డి,శ్రీధర్ రెడ్డి, కావలి గణేష్ , శ్రీశైలం యాదవ్, సాధు యాదవ్, నర్సింహారెడ్డి , అమర్ పటేల్, బీరా యాదవ్, శివారెడ్డి,294 డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ వాసులు అలాగే టీమ్ బికెఆర్ సభ్యులు పాల్గొన్నారు.

# విదేశీ ఉద్యోగాల పేరుతో చీటింగ్

## : విజయవాడ దంపతులపై హైదరాబాద్‌లో కేసు

**హైదరాబాద్ జూలై 26 (ప్రజావినికిడి):**
విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసగించిన విజయవాడకు చెందిన దంపతులపై హైదరాబాద్‌లో కేసు నమోదైంది. సౌజన్య, శ్రీనివాస్ అనే ఈ జంట బేగంపేటలో 'ఫ్లయింగ్ బోర్డర్ కన్సల్టెన్సీ' పేరుతో సంస్థను నడుపుతూ ఈ మోసాలకు పాల్పడినట్లు పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు.
బాధితుల కథనం ప్రకారం, ఈ దంపతులు విదేశాల్లో మంచి ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి ఒక్కొక్కరి నుంచి రూ.4 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు వసూలు చేశారు. నెలలు గడుస్తున్నా ఉద్యోగాలు ఇప్పించకపోగా, కట్టిన డబ్బులు కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (జజూ) పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరి మోసం వల్ల తెలంగాణ వ్యాప్తంగా సుమారు 2,000 మంది ప్రభావితమై ఉండొచ్చని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.
ఇదే జంటపై గతవారమే విజయవాడలో ఇలాంటి మోసం




కేసులోనే అరెస్ట్ అయ్యారని, బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత కూడా మళ్లీ మోసాలు కొనసాగిస్తున్నారని బాధితులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఫిర్యాదు ఆధారంగా సీసీఎస్ పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 318 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.విజయవాడ సైబర్‌క్రైమ్ పోలీసుల దర్యాప్తులో ఈ దంపతుల మోసం భారీ స్థాయిలో ఉన్నట్లు తేలింది. యూకే, అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాల్లో నైపుణ్యం ఉన్న, లేని ఉద్యోగాల పేరుతో దాదాపు 750 మంది నిరుద్యోగుల నుంచి సుమారు రూ.11.46 కోట్ల నుంచి రూ.12 కోట్ల వరకు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. కొంతకాలం పరారీలో ఉన్న వీరిని హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకుని 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.
వసూలు చేసిన డబ్బులో కొంత భాగాన్ని ఈ దంపతులు రియల్ ఎస్టేట్ రంగంలోకి మళ్లించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. 2024–2026 మధ్య కంకిపాడులో రూ.1.42 కోట్ల విలువైన మూడు ప్లాట్లను కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. అంతేకాకుండా, విదేశీ నియామకాలకు అవసరమైన విదేశాంగ శాఖ లైసెన్సు కూడా ఈ కన్సల్టెన్సీకి లేదని బాధితులు ముందునుంచే ఆరోపిస్తున్నారు. ఈ మోసం వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా, డబ్బును ఇంకా ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారు అనే కోణంలో రెండు నగరాల పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

# గోదావరిలో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి




**వాజేడు,జులై 27,(ప్రజావినికిడి):**
వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన గౌరరపు రామచంద్రమ్ (55) గోదావరి నదిలో మునిగి మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం, రామచంద్రమ్ మధ్యాహ్నం సమయంలో చేపలు పట్టేందుకు అయ్యవారిపేట సమీపం లోని గోదావరి నది తీరానికి వెళ్లాడు. అనంతరం స్నానం చేసేందుకు నదిలో దిగగా లోతు అంచనా వేయలేక నీటిలో మునిగిపోయాడుసమాచారం అందుకున్న పోలీసులు, స్థానికుల సహాయంతో గాలింపు చేపట్టి మృతదేహాన్ని వెలికితీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణప్రసాద్ తెలిపారు.

# ఆరుతడి పంటలే ఆదుకుంటాయా?

## అనిశ్చిత వర్షాలు.. మండుతున్న ఎండలు.. నీటి కోసం ఆరాటం

**పంటల ఎంపికలో మార్పు తప్పదంటున్న వ్యవసాయ నిపుణులు**

**హైదరాబాద్ జూలై 26 (ప్రజావినికిడి):**
ప్రకృతి మారుతోంది... కానీ రైతు సాగు తీరు మాత్రం మారడం లేదు. ఒకప్పుడు ఋతువులు చెప్పిన సమయానికి వచ్చేవి. ఇప్పుడు ఎప్పుడు వర్షం పడుతుందో, ఎప్పుడు ఎండలు మండుతాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది. వర్షాల అస్థిరత, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, భూగర్భ జలాల క్షీణత, సాగునీటి కొరత తెలంగాణ రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. అయినప్పటికీ అధిక నీటి అవసరమున్న పంటలకే ప్రాధాన్యం ఇవ్వడం రైతులను నష్టాల ఊబిలోకి నెడుతోందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.
తెలంగాణలో సుమారు 60 నుంచి 70 శాతం సాగు వర్షాధారంగానే కొనసాగుతోంది. గత ఐదారు సంవత్సరాలుగా వర్షాల పంపిణీలో తీవ్ర మార్పులు చోటుచేసుకున్నాయి. ఒకే రోజులో భారీ వర్షాలు కురవడం, ఆ తర్వాత రెండు మూడు వారాలపాటు చినుకు కూడా పడకపోవడం సాధారణమైంది. దీంతో పంటలు ఎదుగుదల దశలోనే తేమ కొరతను ఎదుర్కొంటున్నాయి. చెరువులు పూర్తిస్థాయిలో నిండడం లేదు. బోర్లలో నీటి మట్టం క్రమంగా దిగజారుతోంది. సాగునీటి కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### వరి సాగు... భారమవుతోందా?

అధిక పెట్టుబడి, ఎరువులు, కూలీల వ్యయం, విద్యుత్‌పై ఆధారపడే సాగునీరు... ఇలా వరి సాగు ఖర్చు ఏటా పెరుగుతోంది. పంట చేతికొచ్చే వరకు వర్షాలు సహకరించకపోతే రైతు అప్పుల పాలవుతున్నాడు. దిగుబడి వచ్చినా మార్కెట్ ధరలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రైతుకు మిగిలేది నిరాశే.

### ఆరుతడి పంటలే ప్రత్యామ్నాయం

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో జొన్న, సజ్జ, రాగులు, కంది, పెసర, మినుము, శనగ, నువ్వులు వంటి ఆరుతడి పంటలే భవిష్యత్తుకు భరోసా అని వ్యవసాయ శాఖ సూచిస్తోంది. ఈ పంటలకు తక్కువ నీరు సరిపోతుంది. కరువును తట్టుకునే శక్తి ఎక్కువ. పెట్టుబడి కూడా తక్కువ. కొన్ని పంటలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండటంతో రైతులకు స్థిరమైన ఆదాయం వచ్చే అవకాశాలు మెరుగ్గా



ఉంటాయని అధికారులు చెబుతున్నారు.

### ప్రతి నీటి చుక్కను కాపాడుకోవాలి

వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించుకోవాలంటే పంటల ఎంపికతో పాటు నీటి సంరక్షణ కూడా అత్యంత కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. పొలాల్లో గట్లు ఏర్పాటు చేయడం, మల్చింగ్, అంతర దుక్కి చేపట్టడం, ఫామ్‌పాండ్లు, చెక్‌డ్యాంలు, ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేయడం వల్ల నేలలో తేమ ఎక్కువకాలం నిలిచి పంటలకు మేలు జరుగుతుంది. భూగర్భ జలాలు కూడా పెరిగే అవకాశం ఉంటుంది.

### శాస్త్రీయ సాగుతోనే లాభం

వాతావరణ శాఖ హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ విత్తనాలు వేయడం, నేల పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించడం, కరువును తట్టుకునే వంగడాలను ఎంపిక చేసుకోవడం, పంటల మార్పిడి విధానాన్ని అమలు చేయడం, పంట బీమాలో నమోదు చేసుకోవడం ద్వారా నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని వ్యవసాయ శాఖ సూచిస్తోంది.

### వ్యవసాయ శాఖ సూచనలు

ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలి.
వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటల విస్తీర్ణాన్ని తగ్గించాలి.వాతావరణ అంచనాలకు అనుగుణంగా విత్తనాలు వేయాలి.
కరువును తట్టుకునే విత్తన రకాలను ఎంపిక చేసుకోవాలి.నేల పరీక్షలు చేయించి శాస్త్రీయంగా ఎరువులు వినియోగించాలి.వర్షపు నీటిని నిల్వ చేసుకునే చర్యలు చేపట్టాలి.నేలలో తేమను కాపాడే పద్ధతులు పాటించాలి.పంటల మార్పిడి విధానాన్ని అమలు చేయాలి.పంట బీమాలో నమోదు చేసుకోవాలి.స్థానిక వ్యవసాయ అధికారుల సలహాలతోనే పంటల సాగు చేపట్టాలి.

### సాగు మారితేనే రైతు నిలబడతాడు

వాతావరణాన్ని మార్చడం మన చేతుల్లో లేదు. కానీ వాతావరణానికి అనుగుణంగా సాగు విధానాన్ని మార్చుకోవడం మాత్రం రైతు చేతుల్లోనే ఉంది. నీటి లభ్యత, నేల స్వభావం, వర్షపాతం ఆధారంగా పంటలను ఎంపిక చేసుకుంటేనే వ్యవసాయం లాభసాటిగా మారుతుంది. మారుతున్న ప్రకృతిని అర్థం చేసుకుని ఆరుతడి పంటల వైపు అడుగులు వేయడమే నేటి రైతుకు నిజమైన రక్షణ కవచమని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. నేటి నిర్ణయమే రేపటి రైతు భవిష్యత్తును నిర్ణయిస్తుందని వారు స్పష్టం చేస్తున్నారు.

# వాడబలిజ సేవా సంఘం సభ్యత్వ బుక్స్ అందజేత




**వాజేడు,జులై 27,(ప్రజావినికిడి):**
ధర్మవరం గ్రామంలో వాడ బలిజ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర యుత్ అధ్యక్షులు బొల్లె ఆదినారాయణ మాట్లాడుతూ సభ్యత బుక్స్ ని వాజేడు మండల అధ్యక్షులు గార నాగార్జునరావు ద్వారా ఆదివారం ధర్మవరం గ్రామ అధ్యక్షులు గౌరారపు సర్వేశ్వరరావు కు అందించడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి జిల్లా అధ్యక్షులు ప్రతి ఒక్క మండల అధ్యక్షులు బుక్స్ లు అందించడం జరుగుతుంది మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులకు ఇవ్వడం జరుగుతుంది ఆ గ్రామ కమిటీ సభ్యులందరూ బాధ్యతగా తీసుకోవవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గారా తిరుపతి వాజేడు మండల అధ్యక్షులు నాగార్జునరావు మండల కోశాధికారి పానేం సురేష్ అల్లి సూరిబాబు అల్లి నరేష్ గార సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పేట్ బషీర్ బాద్ పోలీస్ స్టేషన్ లో బాధితులకు
# న్యాయం జరిగేనా.?

**కేసు పెట్టిన ఫిర్యాదు దారులనే అడిగిన ప్రశ్నలు పదేపదే అడుగుతూ**

**ఫిర్యాదారులనే ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ బాధితుల ఆవేదన**

**నగరంలో చాలా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదారుల పరిస్థితి అయోమయం**

**న్యాయం కోసం ఫిర్యాదు చేస్తే న్యాయం జరుగుతుందని గ్యారంటీ ఉందా.?**

**రాజకీయ, ఆర్థిక బలం ఉన్నవాడిదే రాజ్యం అన్నట్లుగా మారుతుంది పరిస్థితి**

**కేసు నంబర్ 811, తేదీ 8-6-2026లో మొత్తం 9 మంది నిందితులు ఉన్నారని చెబుతున్నప్పటికీ.. ఇద్దరికే నోటీసులు ఎందుకు ఇచ్చారు?**

**మిగిలిన 7 మంది నిందితులు మూడు వారాలుగా అందుబాటులో ఉన్నా వారికి నోటీసులు ఎందుకు ఇవ్వలేదు?**

**నిందితులు పోలీసుల పరిధిలో ఉన్నప్పటికీ నోటీసులు ఇవ్వడంలో ఇంత ఆలస్యం ఎందుకు?**

**కేసు విచారణలో దర్యాప్తు అధికారులు ఎందుకు కాలయాపన చేస్తున్నారన్న ఆరోపణలకు సమాధానం ఏమిటి?**

**కేసును ఆలస్యం చేయడం వెనుక ఏమైనా కారణాలు ఉన్నాయా?**

**కేసును నీరుగార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న అనుమానాలపై అధికారులు ఎందుకు స్పందించడం లేదు?**

**కీలక సాక్షిని బెదిరిస్తున్నారని వచ్చిన ఆరోపణలపై పోలీస్ శాఖ ఏ చర్యలు తీసుకుంది?**

**కేసుతో సంబంధం లేని వ్యక్తి సాక్షిని బెదిరిస్తున్నాడన్న ఆరోపణలు నిజమైతే అతనిపై చర్యలు ఎందుకు లేవు?**

**బాధితులు, సాక్షులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీస్ శాఖకు లేదా?**

**నిందితులందరిపై సమానంగా చట్టం అమలు చేస్తున్నారా? లేక కొందరికి ప్రత్యేక మినహాయించట్టం**



**హైదరాబాద్, (ప్రజావినికిడి):**
పేట్ బషీర్ బాద్ పోలీస్ స్టేషన్లో న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన బాధితులకు వేగవంతమైన దర్యాప్తు, నిష్పక్షపాత విచారణ అందాల్సి ఉండగా పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు నంబర్ 811,తేదీ 8-6-2026 విషయంలో జరుగుతున్న పరిణామాలు పలు అనుమానాలకు తావిస్తున్నాయని బాధిత వర్గాలు ఆరోపిస్తున్నాయి. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 85 కింద నమోదైన ఈ కేసులో మొత్తం తొమ్మిది మంది నిందితులు ఉన్నప్పటికీ, ఇప్పటివరకు కేవలం ఇద్దరికే నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. మిగిలిన నిందితులు కేసు నమోదు అయిన తర్వాత మూడు వారాలుగా అందుబాటులో ఉన్నప్పటికీ వారికి నోటీసులు ఎందుకు ఇవ్వలేదన్న ప్రశ్నలు ఇప్పుడు తీవ్రంగా వినిపిస్తున్నాయి.

కేసు నమోదై రోజులు గడుస్తున్నా దర్యాప్తు ముందుకు సాగకపోవడం, నిందితులందరిపై ఒకే విధమైన చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం, కొందరికి మాత్రమే నోటీసులు ఇచ్చి మిగిలిన వారిని ఎందుకు వదిలేశారన్న అంశం చర్చనీయాంశంగా మారింది. నిందితులు పోలీసులకు అందుబాటులో ఉన్నప్పటికీ నోటీసులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దర్యాప్తులో ఆలస్యం జరిగితే సాక్ష్యాలు ప్రభావితం కావచ్చని, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని బాధిత వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.


తొమ్మిది మందిలో ఇద్దరికే నోటీసులా..?
కేసులో మొత్తం తొమ్మిది మంది నిందితులు ఉన్నట్లు బాధిత వర్గాలు చెబుతున్నాయి. అయితే వారిలో కేవలం ఇద్దరికే నోటీసులు ఇచ్చి, మిగిలిన ఏడుగురిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక కారణమేంటని ప్రశ్నిస్తున్నారు. నిందితులందరికీ చట్టం సమానంగా వర్తించాల్సి ఉండగా, కొందరిపై చర్యలు.. మరికొందరిపై మౌనం ఎందుకు అన్నది పోలీస్ శాఖ సమాధానం చెప్పాల్సిన ప్రశ్నగా మారింది.

నిందితులు మూడు వారాలుగా అందుబాటులో ఉన్నారని బాధితులు చెబుతున్న నేపథ్యంలో, వారిని విచారించేందుకు లేదా చట్టపరమైన నోటీసులు ఇవ్వడానికి ఇంత కాలయాపన ఎందుకు జరిగిందని ప్రశ్నిస్తున్నారు. దర్యాప్తు అధికారులు కేసు పురోగతిపై బాధితులకు స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడం కూడా అనుమానాలకు కారణమవుతోందని వారు అంటున్నారు. కేసులో కీలక సాక్షిని బెదిరిస్తున్నారని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాక్షిని భయపెట్టి కేసు నుంచి వెనక్కి తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు ఉన్నప్పటికీ, పోలీస్ శాఖ అధికారులు దీనిపై తగిన చర్యలు తీసుకోకపోవడం ఏమిటని బాధిత వర్గాలు ప్రశ్నిస్తున్నాయి.

సాక్షిని బెదిరిస్తున్న వ్యక్తి కేసుతో ప్రత్యక్ష సంబంధం లేని వ్యక్తి అని చెబుతున్నప్పటికీ, అతనిపై ఫిర్యాదులు వచ్చినా పోలీసులు ఎందుకు స్పందించలేదన్నది మరో ప్రశ్న. ఒకవైపు కేసు విచారణలో జాప్యం, మరోవైపు సాక్షులను బెదిరిస్తున్నారన్న ఆరోపణలు.. ఇవన్నీ కలిపి చూస్తే దర్యాప్తు ప్రక్రియపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని బాధితులు పేర్కొంటున్నారు.

### కసును నీరుగార్చే ప్రయత్నమా..?
కేసు నమోదైన తర్వాత పోలీసులు వేగంగా దర్యాప్తు పూర్తి చేసి, అందుబాటులో ఉన్న నిందితులను విచారించి, సాక్ష్యాలను సేకరించాల్సి ఉంటుంది. కానీ కేసులో నిందితులందరూ అందుబాటులో ఉన్నప్పటికీ నోటీసులు ఇవ్వడంలో జాప్యం ఎందుకు జరుగుతోందన్నది అర్థంకాని విషయంగా మారింది. ఒకవైపు నిందితులకు అనుకూలంగా సమయం లభిస్తుండగా, మరోవైపు బాధితులు, సాక్షులు ఒత్తిడికి గురయ్యే పరిస్థితులు ఏర్పడితే దర్యాప్తు నిష్పక్షపాతంగా సాగుతుందా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**కేసు విచారణను కావాలనే ఆలస్యం చేస్తున్నారా..?**
కొందరికి మాత్రమే ప్రయోజనం కల్పించేలా


FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)
T.S.P.M. Orders 470,500

1. District Cyberabad P.S. Petbasheerabad Year 2026 FIR No. 811/2026 Date 08-06-2026
2. Acts & Section(s): 85 BNS,
3. a) Occurrence of Offence: Day Monday Date & Time From
Date & Time To Prior To 08-06-2026 00:00:00 Time Period
b) Information Received at P.S.: Date & Time 08-06-2026 19:00
General Diary Reference: Entry No 3 Date & Time 08-06-2026 19:00
4. Type of Information: Written
5. Place of Occurrence:
a) Distance and Direction From P.S.: 6 Kms, North Beat No. Devender Colony, Kompally
b) Address Place Devender Colony, Kompally Area/Mandal Gandimaisamma-Dundigal Street/Village Kompally
City/District MEDCHAL MALKAJGIRI State Telangana PIN
c) In case, outside the limit of this Police Station, then
Name of P.S. District
6. Complainant / Informant:
a) Name G.Roja Rani
b) Father's /Husband's Name Rajesh Kumar Bantu
c) Date/Year of Birth Age 45 Years
d) Nationality India e) Caste Others
f) Passport No Date of Issue Place of Issue
g) Occupation Housewife Mobile No. 9553440995
h) Address House No Flat.No.A-502, Delite Fortune Area/Mandal Gandimaisamma Dundigal Street/Village Kompally
City/District MEDCHAL MALKAJGIRI State TELANGANA PIN
7. Details of known/suspected/unknown accused with full particulars:
Serial No : 1
a) Name Pushpa Bantu
b) Father's /Husband's Name
c) Occupation d) Caste e) Gender Female
f) Age Nationality India
g) Address
House No Street/Village Area/Mandal

వ్యవహరిస్తున్నారా..? లేక దర్యాప్తు ప్రక్రియలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించిందా..? అనే అనుమానాలు బాధిత వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ ఆరోపణలపై పేట్ బషీరాబాద్ పోలీస్ అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.

### ఉన్నతాధికారులు స్పందించాలి
కేసు నంబర్ 811 విషయంలో ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటి..? మొత్తం తొమ్మిది మంది నిందితుల్లో ఇద్దరికే నోటీసులు ఎందుకు ఇచ్చారు..? మిగిలిన నిందితులకు నోటీసులు ఎప్పుడు ఇస్తారు..? వారు పోలీసులకు అందుబాటులో ఉన్నప్పటికీ ఎందుకు ఆలస్యం జరిగింది..? సాక్షిని బెదిరిస్తున్నారని వచ్చిన ఆరోపణలపై ఏం చర్యలు తీసుకున్నారు..? కేసుతో సంబంధం లేని వ్యక్తి జోక్యంపై ఎందుకు స్పందించలేదు..? అన్న ప్రశ్నలకు పోలీస్ శాఖ సమాధానం చెప్పాలని బాధిత వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

పోలీస్ శాఖపై ప్రజలకు నమ్మకం ఉండాలంటే ప్రతి కేసులోనూ పారదర్శకత, సమానత్వం, వేగవంతమైన దర్యాప్తు అవసరం. ఒక కేసులో కొందరిపై మాత్రమే చర్యలు తీసుకుని, మిగిలిన వారిపై కాలయాపన జరిగితే ప్రజల్లో అనుమానాలు రావడం సహజం. ముఖ్యంగా సాక్షులను బెదిరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నప్పుడు అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుంది.

కేసు విచారణలో జరుగుతున్న జాప్యంపై ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించి, పూర్తి వివరాలతో దర్యాప్తు పురోగతిని పరిశీలించాలని బాధితులు కోరుతున్నారు. కేసును కాలయాపన చేయకుండా, నిందితులందరిపై చట్ట ప్రకారం సమాన చర్యలు తీసుకుని, సాక్షులకు రక్షణ కల్పించి, విచారణను నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**స్టేషన్ హౌస్ ఆఫీసర్ విజయవర్ధన్ వివరణ:**
**కేసును దర్యాప్తు చేస్తున్నాము ఇంకా జరుగుతున్నది విచారణ జరుగుతుంది అని తెలిపారు.**
**ఏసిపి బాల గంగిరెడ్డి వివరణ:**
**దర్యాప్తు చేస్తున్నాము విచారణ జరుగుతుంది అంటూ తెలిపారు**

## ప్రతిష్ఠాత్మక “ధన్వంతరి ఎక్సలెన్స్ అవార్డు“తో
## డా.జి. హరిచరణ్‌కు ఘన సత్కారం

**ఎంపీ డా.కె.లక్ష్మణ్ చేతుల మీదుగా సత్కారం**



**అంబర్ పేట్, (ప్రజావినికిడి):**అపోలో హాస్పిటల్, సికింద్రాబాద్, సీజన్స్ హాస్పిటల్స్, అంబర్‌పేట్‌లో సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ &లిపిడాలజిస్టా సేవలందిస్తున్న డా.జి.హరిచరణ్ (ఎం.డి.ఇంటర్నల్ మెడిసిన్, ఫెలోషిప్ ఇన్ ఏఐ&డిజిటల్ హెల్త్, ఆర్సిపి&ఆర్ సిఎస్,గ్లాస్గో, యూకే) వైద్య రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మక “ధన్వంతరి ఎక్సలెన్స్ అవార్డు“ ప్రదానం చేయబడింది.ఈ అవార్డును రాజ్యసభ సభ్యులు డా.కె.లక్ష్మణ్ 2026 జూలై 26న హైదరాబాద్‌లోని నారాయణగూడ, కేశవ మెమోరియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్‌లో జరిగిన ఘన కార్యక్రమంలో ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ డాక్టర్స్ సెల్,తెలంగాణ రాష్ట్రం నిర్వహించింది. ఈ వేడుకకు ప్రముఖ వైద్యులు,ఆరోగ్య నిపుణులు, ప్రజాప్రతినిధులు, పలువురు విశిష్ట అతిథులు హాజరయ్యారు.డా.హరిచరణ్ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, మధుమేహ నియంత్రణలో విశేష కృషి, నివారణ వైద్యంపై ప్రజల్లో అవగాహన కల్పించడం, ఉచిత వైద్య శిబిరాల ద్వారా సమాజ సేవ చేయడం, ప్రజారోగ్య పరిరక్షణకు అంకితభావంతో పనిచేయడం వంటి అంశాలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికతలను వైద్య రంగంలో వినియోగించేందుకు ఆయన చేస్తున్న కృషి కూడా విశేష ప్రశంసలు అందుకుంది.ఈ సందర్భంగా డా. హరిచరణ్ మాట్లాడుతూ, ఈ గౌరవాన్ని తన రోగులకు, గురువులకు, సహచర వైద్యులకు, కుటుంబ సభ్యులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.ఈ అవార్డు భవిష్యత్తులో మరింత నిబద్ధతతో, మానవతా దృక్పథంతో సమాజానికి సేవ చేయడానికి తనకు మరింత ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు.ధన్వంతరి ఎక్సలెన్స్ అవార్డు వైద్య రంగంలో విశిష్ట సేవలు,ఉన్నత నైతిక విలువలు, సమాజ ఆరోగ్యాభివృద్ధికి చేసిన అసాధారణ కృషిని గుర్తించి ప్రదానం చేసే అత్యంత గౌరవనీయమైన పురస్కారంగా భావించబడుతుంది.

## సాయిబాబా నగర్ డివిజన్‌లో మంజీరా పైప్‌లైన్ జంక్షన్ పాయింట్ నిర్మాణ పనులు ప్రారంభం..



**కుత్బుల్లాపూర్,(ప్రజావినికిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 292వ డివిజన్ సాయిబాబా నగర్‌లో మంజీరా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో చేపట్టిన పైప్‌లైన్ జంక్షన్ పాయింట్ నిర్మాణ పనులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, గత కొన్ని నెలలుగా సాయిబాబా నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న మంజీరా తాగునీటి సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రూ.50 లక్షల హెచ్ డిఎఫ్ నిధులు మంజూరు చేయించామని తెలిపారు.ఆ నిధులతో జంక్షన్ పాయింట్ నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ పనులు పూర్తయిన అనంతరం సాయిబాబా నగర్ డివిజన్‌లో మంజీరా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, మూడు రోజులకు ఒకసారి ప్రతి ఇంటికీ మంజీరా తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, డివిజన్ అధ్యక్షులు ఆకుల హరికిరణ్,డీసీసీ జనరల్ సెక్రటరీ సొమ్మన్న శ్రీధర్ రెడ్డి,సినియర్ కాంగ్రెస్ నాయకులూ భాస్కర్ రెడ్డి, డీసీసీ సెక్రటరీ కరణ్,చందు, నాగేష్ రెడ్డి, రామచందర్, నరసింహారెడ్డి, సత్తి రెడ్డి, నందగోపాల ప్రసాద్,గఫార్ మరియు మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పేదలకు రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ అన్నదానం



**ఎల్బీనగర్, (ప్రజావినికిడి):**
బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, అమ్మ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రి వద్ద చికిత్స కోసం వచ్చిన పేద రోగులు,వారి కుటుంబ సభ్యులు, అవసరమైన వారికి సుమారు 300 మందికి ఉచితంగా భోజనం పంపిణీ చేశారు.ఈ సేవా కార్యక్రమంలో పలువురు స్వచ్ఛందంగా వాలంటీర్లుగా పాల్గొని, స్వయంగా ఆహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు స్వచ్ఛందంగా సేవలందిస్తూ వందలాది మందికి ఆహారం అందించారు. సమాజంలో ఆకలితో బాధపడుతున్న వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు.ఆస్పత్రుల వద్ద చికిత్స కోసం నిరీక్షించే పేద రోగులు,వారి కుటుంబ సభ్యులకు ఈ అన్నదానం ఎంతో ఉపయోగకరంగా మారిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునే దాతలు, స్వచ్ఛంద సేవకులు తమను సంప్రదించాలని కోరారు.సమాజ సేవలో మరింత మంది భాగస్వాములు కావడం ద్వారా అవసరమైన వారికి మరింత విస్తృతంగా సహాయం అందించగలమని ఆయన పేర్కొన్నారు.

## జిల్లేడు చౌదరిగూడ మండల తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్ష కార్యదర్శులుగా పద్మారం వెంకటేష్ యాదవ్,రమేష్ నాయక్..**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** నియోజకవర్గంలోని జిల్లేడు చౌదరిగూడ మండల తెలంగాణ మలిదశ ముఖ్య ఉద్యమకారుల సమావేశం చౌదరిగూడ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి టీయూజేఏసీ షాద్‌నగర్ అధ్యక్షుడు టీజీ శ్రీనివాస్,తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు, వారి కుటుంబాల సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు న్యాయం చేయడంతో పాటు వారి కుటుంబాలకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మరింత చొరవ తీసుకోవాలని కోరారు.అనంతరం జిల్లేడు చౌదరిగూడ మండల తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పద్మారం వెంకటేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా వీరన్నపేట్ సలీం,ఇంద్రనగర్ శేఖర్,పద్మారం రాములు,ప్రధాన కార్యదర్శిగా రమేష్ నాయక్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా లచ్చంపేట్ బాలరాజు,కే.నర్సింలు,రావిరాల్ జహంగీర్,జిల్లేటి నవీన్,పద్మారం నరేష్ గౌడ్,గోర్ల బాలయ్య,వనంపల్లి రవి, హరిశ్చంద్ర రెడ్డి, సలహాదారులుగా మాజీ సర్పంచ్ శివ,కోనేరు శ్రీనివాస్, అమృతం,దామోదర్, గౌరవ అధ్యక్షుడిగా ఘనపూర్ సాయిలు యాదవ్లను ఎన్నుకున్నట్లు తెలిపారు.
నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తామని, ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# ఢిల్లీని కుదిపిన నీట్ ఉద్యమం





**విద్యార్థుల విజయకేతనం**
**మంత్రి రాజీనామాతో ముగిసిన ఉద్రిక్తత**
**ఢిల్లీలో విద్యార్థుల మిన్నంటిన సంబరాలు**
**రాజ్యాంగం స్ఫూర్తి నింపిందన్న సీజేపీ**
**ఆందోళనను విరమించిన యువత**
**విద్యాభివృద్ధి నిర్మాణంలో**
**భారత రాజ్యాంగం ఓ సువర్ణ అధ్యాయం సీజేపీ**



**న్యూఢిల్లీ ప్రతినిధి, జూలై 26 (ప్రజావినికిడి):** నీట్ లీకేజీ వ్యవహారంపై దేశంలో విద్యార్థులు చేపట్టిన ఆందోళన కార్యక్రమం ద్వారా యువత భారత రాజ్యాంగాన్ని స్ఫూతిగా విజయకేతనం ఎగరేసారని చెప్పవచ్చు. అందులో భాగంగా శాంతియుత ధర్నా విద్యార్థులు నిర్వహించిన విషయం తెలిసిందే.. విద్యార్థులకు పోరాట ఫలితంగా నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. యువత సంకల్పంతో ఉధృతంగా చేపట్టిన 49 రోజులకు పైగా ఆందోళన కార్యక్రమం చేపట్టి విద్యాభివృద్ధి సంక్షేమంలో భాగంగా భారత రాజ్యాంగం ఓ సువర్ణ అధ్యాయంగా మిగిలిందని చెప్పవచ్చని సీజేపీ అభిజిత్ దీప్కే అభివర్ణించారు. కేంద్రమంత్రి రాజీనామా అనంతరం ఢిల్లీలో సిజెపి మద్దతుదారులు దీక్ష శిబిరం వద్ద సంబరాలు అంబరాన్ని అంటాయి.



### ఈ విజయం విద్యార్థులందరిది -సీజేపీ

దేశ ప్రజాస్వామ్య చరిత్రలో యువ బొద్దింకలు బొబ్బిలి పులులై గర్జించి కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా తో సరికొత్త అధ్యాయానికి తెర తీశారుఒకప్పుడు దేశం లో ఎక్కడ ఏ ప్రమాదం జరిగిన ఎవరూ అడగకనే గత పాలకులు వారే స్వయంగా రాజీనామా చేసే వారు కానీ ఇప్పుడు యువతరం ఢిల్లీ నడి వీధుల్లో పోరాడి విద్యా వ్యవస్థ ను కాపాడుకునే గొప్ప ప్రయత్నం చేసి సాధించారు జెన్ జీ లతో మామూలుగా ఉండదు అని నిరూపించారు.



ప్రజాస్వామ్యం గెలిచింది. కేంద్రానికి యువత సత్తా ఏంటో చూపించాం. ఈ పోరాటంలో విద్యార్థులు విజయం సాధించారు.

### చరిత్రలో దీప్కే పేరు సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుంది

నీటి పరీక్షలో చోటు చేసుకున్న పరిణామాలు ఆందోళనలు కలిగించినప్పటికీ దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు
యువత భారీ ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమాలు చేపట్టిన విషయం తెలిసిందే... శక్తివంతమైన విద్యా వ్యవస్థ దేశానికి పునాది అయినప్పటికీ... యువత, విద్యార్థు ఆశలు ఆశయాల వలయంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్న తరుణంలో .. సీజేపీ అభిజిత్ దీప్కే విద్యార్థుల వెన్నంటి నిలిచాడు. దేశ చరిత్రలో అభిజిత్ దీప్కే పేరు సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుంది. దేశ విద్యావ్యవస్థలో పెను మార్పులు సంచలనంగా మారడంతో ప్రభుత్వాల వెన్నులో వణుకు పుట్టించిన ఓ యుగపురుషుడు అభిజిత్ దీప్కే. కాలం పెను మార్పులను సంతరించినప్పటికీ విద్యార్థి లోకానికి ఆయన అందించిన ప్రేరణ, ఆశయం అకుంఠిత దీక్షతో దేశ రాజకీయాల్లో పెను ప్రకంపనలను రేకెత్తించారు.
అభిజిత్ రగిలించిన ఉద్యమ స్ఫూర్తి దేశ చరిత్రలో స్థాయిగా నిలిచిపోయిందని చెప్పవచ్చు. నీట్ లీకేజ్ తో దేశవ్యాప్తంగా అధిక సంఖ్యలో విద్యార్థుల మరణించినసంగతి విధితమే. అయితే నీట్ లీకేజీ తో విద్యార్థుల ఆత్మహత్యలు ఆగడం లేదు. వీటికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంది. కేంద్ర విద్యా శాఖ వ్యవస్థలో పెను మార్పులు సంతరించుకోవాల్సి ఉంది. మరణించిన విద్యార్థుల కుటుంబాలకు సమచిత పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించాలి. విద్యార్థులపై ఉన్న కేసులను ఎత్తివేసేందుకు కేంద్ర విద్యాశాఖ అంగీకరించడంతో సీజేపీ నేతలు తక్షణ దీక్షను నిర్మించారు.
ప్రజాస్వామ్యంలో విద్యార్థులు సాధించిన విజయకేతనం దేశ చరిత్రలో సువర్ణ అధ్యాయం అనే చెప్పవచ్చు. దీంతో అభిజిత్ యువతను అభినందించడమే కాక భావోద్వేగానికి గురైన అభిప్రా దివంగత విద్యార్థులకు నివాళిగా మౌనం పాటించారు.

### ఓ మహిళ సిరా ద్రవాన్ని చల్లడంతో ఉద్రిక్తతలకు దారి



సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్చుక్ జంతర్ మంతర్ వద్ద దీక్షకు దిగి, తన 21 రోజుల నిరాహార దీక్షతో ఉద్యమానికి నైతిక బలాన్ని అందించారు. ఆరోగ్యం క్షీణించడంతో ఆయనను ఆసుపత్రికి తరలించాల్సి వచ్చింది. ఇదే సమయంలో సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే దీక్షకు కూర్చుంటుండగా, ఓ మహిళ ఆయనపై సిరా ద్రవాన్ని చల్లడం ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ ఘటనలన్నీ ఒకవైపు ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తే, మరోవైపు ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేశాయి. )

### ఇది ప్రజాస్వామ్యానికి దక్కిన విజయం: వాంగ్చుక్



కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్చుక్ స్పందించారు. "ఇది ప్రజాస్వామ్యానికి దక్కిన విజయం" అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. విద్యార్థులు, యువత శాంతియుతంగా సాగించిన ఉద్యమం ఫలించిందని పేర్కొన్నారు. ఇకపై బాధ్యతాయుతమైన విద్యా సంస్కరణలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

### విద్యార్థులు గలమెత్తిన సంఘటన ఢిల్లీని వనికించింది

సీజేపీ ప్రతినిధులతో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా జితేంద్ర సింగ్ చర్చలు జరిపి డిమాండ్లను అంగీకరించడం తర్వాత వాటిపై హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించి దేశ త్రివర్ణ పథకాలతో విద్యార్థులు సందడి చేశారు. విద్యార్థులను శిబిరాన్ని ఖాళీ చేయించాలని పోలీసులు ప్రత్యేక పోలీస్ కమిషనర్ భాష్ప వాయువు ప్రయోగించి లాఠీ చిలిపించిన అనంతరం విద్యార్థులు వెళ్లడానికి సమీప మెట్రో స్టేషన్లో ప్రవేశ నిష్క్రమణ మార్గాలను తెరిచింది.ప్రజాస్వామ్య సాధించిన ఘనవిజయమని సోనం వాంఛిక్ వ్యాఖ్యానించారు అయితే శాంతియుత సహనాలు గెలిచారని పేర్కొన్నారు. దేశ నలమూలల నుంచి భయం లేకుండా విద్యార్థులు గలమెత్తిన సంఘటన ఢిల్లీని వనికించింది. నీట్ పరీక్ష పత్రాల లీకేజీ కి శిక్ష ల బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు కేంద్ర ప్రకటించిన విషయం తెలిసిందే.
నీట్ లీకేజీ కేసుల విచారణకు న్యాయమూర్తి అనుగ్రోవర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. దేశవ్యాప్తంగా విద్యార్థి లోకం ఆందోళన కారణంగా ధర్మేంద్ర రాజీనామా చేసిన విషయం తెలిసిందే. విద్యా కుసుమాలు దేశ విద్య వ్యవస్థ కాంక్షను ముందుకు తీసుకుపోవడంలో చూపిన చొరవ అమోఘం. సంఘటిత శక్తులను ఎదుర్కొని, ప్రాణాలను ఎదురొడ్డి దేశ విద్యార్థుల భవిష్యత్తు కోసం నినదించిన దివంగత విద్యా కుసుమాలకు వినమ్ర నివాళులు. దేశ భవిష్యత్తు యువత విద్యార్థుల చేతుల్లోనే ఉందని చెప్పనకనే చెప్పవచ్చు. కాలం గాయాలను మాన్పవచ్చు కానీ .. సంఘటిత శక్తులను ఎదుర్కొని ప్రాణాలు అర్పించిన ప్రతి విద్యార్థులకు సీజేపీ నాయకులు, విద్యార్థులు, యువత నివాళి అర్పించి, మౌనం పాటించారు. బరువెక్కిన హృదయాలతో దివంగత విద్యార్థులను స్మరించుకుంటూ కన్నీటి పర్యవంతమైన సంఘటన అందరిని కలచివేసింది. వీధుల్లో మొదలైన ఈ పోరాటం, ప్రభుత్వంతో చర్చల వరకు వెళ్లింది. చివరికి, లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు కోసం, వారి ఆకాంక్షల కోసం సాగిన ఈ అలుపెరగని పోరాటం ఫలించింది. కేంద్రమంత్రి రాజీనామా ప్రకటన వెలువడగానే, 49 రోజులుగా ఆగ్రహంతో రగిలిపోయిన జంతర్ మంతర్ ప్రాంగణం ఒక్కసారిగా విజయోత్సవ సంబరాలతో మార్మోగింది. సీజేపీ నాయకులు మద్దతు దారుల తో కలిసి ఆనందోత్సాహంలో మునిగిపోయారు.







# ఇంగ్లండ్‌కు షాక్.. మళ్లీ అగ్రస్థానంలో టీమిండియా..!






అంతర్జాతీయ టీ20 ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత పురుషుల జట్టు మళ్లీ అగ్రస్థానానికి దూసుకొచ్చింది. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలో వైట్‌వాష్‌తో రెండుకు పడిపోయిన టీమిండియా.. రెండో టీ20లో జింబాబ్వే పై అదిరే విజయంతో నంబర్ 1 ర్యాంకు కైవసం చేసుకుంది. వరసగా రెండు సిరీస్‌లలో ఓటమితో విమర్శలపాలైన శ్రేయాస్ అయ్యర్ సేన ఆఫ్రికా జట్టుపై గొప్పగా ఆడింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో మరో గేమ్ ఉండగానే సిరీస్ గెలుపొంది ఇంగ్లండ్‌ను వెనక్కినెట్టేసింది. టీ20 వరల్డ్‌కప్ ఛాంపియన్ భారత జట్టు మళ్లీ నంబర్ 1 ర్యాంకకు ఎగబాకింది. ఇంగ్లండ్ పర్యటనలో క్లీన్‌స్వీప్ నుంచి తేరుకున్న టీమిండియా హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో జింబాబ్వేను వరసగా రెండు మ్యాచుల్లో చిత్తు చేసి అగ్రస్థానంలో నిలిచింది. భారత టీ20 సారథిగా శ్రేయాస్ అయ్యర్ మొట్టమొదటి సిరీస్ విజయం సాధించగా.. హ్యారీ బ్రూక్ నేతృత్వంలోని ఇంగ్లండ్ రెండో ర్యాంకుకు పడిపోయింది. ప్రస్తుతం భారత్ ఖాతాలో16,088 పాయింట్లు.. ఇంగ్లండ్ పేరిట 10,186 పాయింట్లు మాత్రమే ఉన్నాయి.

### టాప్-5 జట్లు ఇవే

1. భారత్ -- 16,088 పాయింట్లు, 268 రేటింగ్ 2. ఇంగ్లండ్ -- 10,186 పాయింట్లు, 268 రేటింగ్ 3. ఆస్ట్రేలియా -- 9,868 పాయింట్లు, 260 రేటింగ్ 4. న్యూజిలాండ్ -- 12,348 పాయింట్లు, 247 రేటింగ్ 5. దక్షిణాఫ్రికా -- 11,717 పాయింట్లు, 244 రేటింగ్



# అదరహో అనాహత్

## వరల్డ్ జూనియర్ స్క్వాష్ టైటిల్‌తో చరిత్ర

ఒంటారియో (కెనడా): భారత యువ స్క్వాష్ సంచలనం అనాహత్ సింగ్ కొత్త చరిత్ర సృష్టించింది. ప్రపంచ స్క్వాష్ జూనియర్ చాంపియన్‌గా నిలిచిన భారత తొలి ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పింది. శనివారం రాత్రి జరిగిన మహిళల ఫైనల్లో టాప్ సీడ్, 20వ ర్యాంకర్ అనాహత్ 11-3, 11-7, 11-9 తేడాతో వరుస గేమ్స్‌లో ఈజిప్ట్‌కు చెందిన రుకయా సలేమ్‌ను చిత్తు చేసింది. గతేడాది సెమీ ఫైనల్ వరకు వచ్చి కాంస్యంతో సరిపెట్టుకున్న 18 ఏండ్ల భారత అమ్మాయి ఈసారి స్వర్ణంతో సత్తా చాటింది.




## ఆస్ట్రేలియాతో 23 ఏళ్లలో తొలి సిరీస్..

# బంగ్లాదేశ్ స్క్వాడ్ ఇదే..!

ఇటీవలే జింబాబ్వే చేతిలో టెస్టు సిరీస్ కోల్పోయిన బంగ్లాదేశ్ ఈసారి ఆస్ట్రేలియా పర్యటనకు సిద్ధమవుతోంది. ఆగస్టులో కంగారూలతో రెండు టెస్టుల సిరీస్ నేపథ్యంలో ఆదివారం బంగ్లా సెలెక్టర్లు స్క్వాడ్‌ను ప్రకటించారు. నజ్ముల్ హుసేన్ శాంటో సారథిగా 15 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేశారు. సీనియర్ ఆటగాడు లిటన్ దాస్, పేసర్లు నహిద్ రానా, తంజిమ్ హసన్ షకీబ్‌లు గాయాల బారిన పడడంతో తొలి టెస్టుకు మాత్రమే స్క్వాడ్‌ను ఎంపిక చేశామని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు వెల్లడించింది.ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో భాగంగా పటిష్టమైన ఆస్ట్రేలియాను ప్రధాన పేసర్లు లేకుండానే బంగ్లాదేశ్ ఢీకొట్టనుంది. ఇటీవల నిలకడగా రాణిస్తున్న నహిద్ రానా, తంజిమ్ హసన్ షకీబ్‌లు గాయాలతో అందుబాటులో లేరు. అలానే.. సీనియర్ బ్యాటర్ లిటన్ దాస్ సైతం తొడ కండరాల గాయం నుంచి కోలుకుంటున్నాడు. దాంతో, వీరు ఫిట్‌నెస్ సాధించేందుకు సమయం పట్టనుంది. అందుకని ముందుగా తొలి టెస్టుకు మాత్రమే సెలెక్టర్లు స్క్వాడ్‌ను ప్రకటించారు. నజ్ముల్ హుసేన్ శాంటో కెప్టెన్‌గా 15 మందితో కూడిన బృందాన్ని ఆదివారం ఎంపిక చేశారు.



## ఐపీఎల్ స్టార్లు బెంచ్ మీదే..

# టీ20ల్లో అరంగేట్రం ఇంకెప్పుడో..!

జింబాబ్వే పర్యటనకు ఎంపికైన భారత కుర్రాళ్లు ప్రభ్‌సిమ్రన్ సింగ్ , హర్ష్ దూబే లకు తుది జట్టులో చోటే దక్కలేదు. వరసగా రెండు విజయాలతో సిరీస్ సొంతమైనందున కనీసం ఆఖరిదైన మూడో మ్యాచ్‌లోనైనా తమకు అవకాశం వస్తుందని ఎదురుచూసిన వీరికి నిరాశే మిగిలింది. ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ తరఫున మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడిన ప్రభ్‌సిమ్రన్, సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ దళంలో కీలకమైన దూబేను అంతదూరం తీసుకెళ్లి.. బెంచ్‌కే పరిమితం చేసింది యాజమాన్యం. దాంతో, టీ20ల్లో ఈ ఇద్దరి అరంగేట్రం ఇంకెప్పుడు? అని అభిమానులు ప్రశ్నిస్తున్నారు. ఐపీఎల్‌లో నిలకడగా రాణించి సెలెక్టర్ల దృష్టిలో పడిన ప్రభ్‌సిమ్రన్ సింగ్, హర్ష్ దూబేలు.. మైదానంలోకి మాత్రం దిగలేకపోయారు. ఇంగ్లండ్ చేతిలో వైట్‌వాష్ అనంతరం స్క్వాడ్‌లోకి వచ్చిన ఈ ఇద్దరూ జింబాబ్వే పర్యటనలో తమకు అవకాశం వస్తుందని అనుకున్నారు. కానీ, పేసర్లు అశోక్ శర్మ, యశ్ ఠాకూర్ లకు మాత్రమే తుది జట్టులో చోటు దక్కగా. దూబే, ప్రభ్‌సిమ్రన్‌లకు మాత్రం నిరాశ తప్పలేదు.

# మూడు రోజులుగా ఏమీ తినలే...

## ఈ మెడల్‌ను నా కుటుంబానికి అంకితమిస్తున్నా..!




కామన్వెల్త్ క్రీడల్లో వరసగా మూడోసారి స్వర్ణంతో చరిత్ర సృష్టించిన మీరాబాయి చాను యావత్ దేశాన్ని సంబురాల్లో ముంచెత్తింది. 48 కిలోల విభాగంలో సత్తా చాటిన మీరాబాయి.. గ్లాస్గోలో భారత్‌కు తొలి స్వర్ణాన్ని అందించింది. పోడియం మీద పతకం అందుకుంటున్న సమయంలో జాతీయ గీతం వింటున్నప్పుడు కలిగే అనుభూతికి మరోది సాటిరాదంటోంది వెయిట్‌లిఫ్టర్. హ్యాట్రిక్ గోల్డ్‌మెడల్స్‌తో తనకు తానే సాటి అని నిరూపించుకున్న మీరాబాయి ఈసారి గెలిచిన పతకాన్ని కుటుంబానికి అంకితమిచ్చింది.గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల్లో దేశానికి తొలి గోల్డ్‌మెడల్ అందించింది మీరాబాయి చాను. 48 కిలోల విభాగంలో ప్రత్యర్థులను తోసిరాజని అగ్రస్థానం నిలబెట్టుకున్న చాను.. బరువును అదుపులో ఉంచుకునేందుకు కడుపు మాడ్చుకుందట. ఈ విషయాన్ని గోల్డ్ ఖరారయ్యాక వెల్లడించిందామె.'మూడు రోజులుగా ఏమీ తినలేదు. ఎందుకంటే నా బరువును అదుపులో ఉంచుకోవడం చాలా కష్టం. అందుకే అలా ఖాళీ కడుపుతోనే ఉన్నా. ఈ స్వర్ణాన్ని నా కుటుంబానికి అంకితమిస్తున్నా. వరసగా మూడోసారి కామన్వెల్త్ పసిడి గెలిచినందుకు చాలా సంతోషంగా ఉంది. నేను ఎంత ఆనందంగా ఉన్నానో మాటల్లో చెప్పలేను. భారత దేశం కోసం, భారత వెయిట్‌లిఫ్టింగ్ సమాఖ్య కోసం గోల్డ్ మెడల్ సాధించినందుకు నాకు చాలా గర్వంగా ఉంది. నాకిది చాలా పెద్ద విషయం' అని చాను భావోద్వేగంతో చెప్పింది.




హీరో నారా రోహిత్ 'సౌండ్ ఇంజనీర్'గా ప్రేక్షకుల్ని పలకరించనున్నారు. చినిమిల్లి మణికుమార్ దర్శకుడు. భరత్‌చౌదరి నిర్మాత. శనివారం నారా రోహిత్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. అందరి దృష్టినీ ఆకర్షించేలా 'సౌండ్ ఇంజనీర్' అనే టైటిల్ లోగోను మేకర్స్ డిజైన్ చేశారు. తెల్లటి కుర్తా, పైజామా ధరించి, టెర్రాస్ అంచున కళ్లు మూసుకుని ప్రశాంతంగా ధ్యానం చేస్తున్న నారా రోహిత్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు.వీబంఅఎ ఉ ాాబసఅశీకథానాయకుడి ప్రపంచాన్ని పరిచయం చేసేలా ఓ కాన్సెప్ట్ వీడియోను కూడా మేకర్స్ విడుదల చేశారు. హీరో పాత్రకు వినికిడి లోపం ఉందని తెలివిగా సూచిస్తూ, ఈ పోస్టర్‌నీ, వీడియోనీ క్రియేట్ చేయడం జరిగిందని తెలుస్తున్నది. ప్రేమ, హాస్యం, భావోద్వేగాలు, సంగీతం సమ్మేళనంగా ఈ కథ ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. నయన్ సారిక కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో నరేష్ వీకే, రోహిణి, సంపత్, అజయ్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: వెంకట్ సి.దిలీప్, సమర్పణ: శ్రీలత చెరుకూరి, నిర్మాణం: కరణ్ సి.ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పీ



## ఆ డైరెక్టర్ల కథకు ఓకే చెప్పిందా?

దర్శక ద్వయం రాజ్, డీకేలలో ఒకరైన రాజ్ నిడిమోరు 'మా ఇంటి బంగారం' సినిమాకు కథ అందించి వంద కోట్ల విజయాన్ని అందుకున్నారు. తెలుగులో మహిళా ప్రధాన చిత్రానికి వందకోట్లు రావడం ఇదే ప్రథమం. ఈ జోష్‌ని ఇలాగే కొనసాగిస్తూ, తన మిత్రుడు కృష్ణ దాసరి(డీకే)తో కలిసి రాజ్ నిడియోరు మరో లేడీఓరియెంటెడ్ ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. ఈ సారి వీరి కథకు నాయికగా రష్మిక మందన్నను ఎంచుకున్నారట.ఇటీవలే రష్మికకు లైన్ కూడా వివరించారట. ఆమె కూడా రాజ్‌డీకేలతో కలిసి పనిచేసేందుకు ఉత్సాహంగా ఉన్నట్టు వినికిడి. ప్రస్తుతం కథాచర్చలు ప్రాథమిక దశలోనే ఉన్నాయి. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశం ఉంది. యూనివర్సల్ అప్రోచ్ ఉన్న డైరెక్టర్లు రాజ్-డీకేలతో రష్మిక పనిచేస్తుండటంతో ఈ ప్రా జెక్ట్‌పై ఆడియన్స్‌లో ఆసక్తి నెలకొన్నది




ప్రభాస్ సినిమాపై బాలీవుడ్‌లో హాట్ టాక్ నిజమేనా?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం 'స్పిరిట్'. అనౌన్స్‌మెంట్ జరిగిన నాటి నుంచే ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ మూవీకి సంబంధించి బాలీవుడ్‌లో ఓ ఆసక్తికరమైన వార్త వైరల్‌గా మారింది. అదేంటంటే.. స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం. 'స్పిరిట్'లో ఇప్పటికే హీరోయిన్‌గా తృప్తి డిమ్రి నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మరో హీరోయిన్‌గా కాకుండా, కథలో కీలక మలుపు తీసుకొచ్చే ప్రత్యేక పాత్ర కోసం కత్రినా కైఫ్‌ను చిత్రబృందం సంప్రదించినట్లు ముంబై సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.స్క్రీన్‌పై ఆమె కనిపించే సమయం పరిమితంగానే ఉన్నప్పటికీ, కథను ప్రభావితం చేసే పవర్‌ఫుల్ రోల్‌లో కత్రినా కనిపిస్తారని టాక్ వినిపిస్తోంది. ఆమె పాత్ర సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని కూడా వార్తలు వస్తున్నాయి. ప్రారంభంలో ఈ సినిమాలో హీరోయిన్‌గా దీపికా పదుకొణె పేరు వినిపించింది. అయితే ఆమె ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్న తర్వాత తృప్తి డిమ్రిని హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఇప్పుడు కత్రినా కైఫ్ పేరు తెరపైకి రావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మరింత ఆసక్తి పెరిగింది. కత్రినా కైఫ్ గతంలో విక్టరీ వెంకటేష్‌తో 'మల్లీశ్వరి', నందమూరి బాలకృష్ణతో 'అల్లరి పిడుగు' చిత్రాల్లో నటించారు. ఆ తర్వాత ఆమె పూర్తిగా బాలీవుడ్‌కే పరిమితమయ్యారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఆమె స్పిరిట్ లో నటిస్తే, అది ఆమెకు చాలా కాలం తర్వాతి తెలుగు సినిమా అవుతుంది.ప్రస్తుతం కత్రినా కైఫ్ 'స్పిరిట్'లో నటిస్తున్నారనే వార్త సోషల్ మీడియాలో విస్తృతంగా చక్కర్లు కొడుతోంది. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు కత్రినా కైఫ్ గానీ, చిత్ర దర్శకుడు సందీప్ రెడ్డి వంగా గానీ, నిర్మాణ సంస్థ గానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దీంతో ఈ వార్తపై స్పష్టత రావాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

## రామోజీ ఫిలింసిటీలో ఎన్టీఆర్ డ్రాగన్ టీం.. ఫ్యాన్స్‌కు ఇక పూనకాలేనట..!

టాలీవుడ్ స్టార్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటి డ్రాగన్ . ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్ ఇప్పటికే నెట్టింట హైప్ క్రియేట్ చేస్తోంది. స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో బూట్‌కట్ ట్రౌజర్స్ వేసుకున్న జూనియర్ ఎన్టీఆర్ చేతిలో పదునైనా ఆయుధాన్ని పట్టుకోగా.. చుట్టూ మంటలు, పొగను చూడొచ్చు. మోకాళ్లపై కూర్చొని యాక్షన్ ప్యాక్‌డ్ లుక్‌లో కనిపిస్తూ ఫ్యాన్స్‌ను ఖుషీ చేస్తున్నాడు.తాజాగా తారక్ ఫ్యాన్స్ కోసం అదిరిపోయే వార్త ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం ఎన్టీఆర్ అండ్ టీం రామోజీ ఫిలింసిటీలో ఉంది. యూరోపియన్ స్టైల్ బ్యాక్‌డ్రాప్‌లో వేసిన ప్రత్యేక సెట్‌లో కీలక యాక్షన్ ఎపిసోడ్‌ను షూట్ చేస్తున్నారన్న



వార్త నె ట్టిం ట రౌండప్ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఈ షెడ్యూల్‌లో ఎన్టీఆర్‌పై వచ్చే కొన్ని హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లను తెరకెక్కిస్తున్నారు. ఈ సెట్ యూరోపియన్ వాతావరణాన్ని రీక్రియేట్ చేసేలా విజువల్ అప్పీరియన్స్ సినిమాలో కనిపించబోతుదంట.తాజా సీక్వెన్స్ డ్రాగన్ సినిమాకు వన్ ఆఫ్ ది మేజర్ హైలెట్స్‌లో ఒకటిగా నిలువడం పక్కానట. జక్కన్న తర్వాత ప్రశాంత్‌నీల్ ఈ సారి ఎన్టీఆర్‌తో గ్లోబల్ బాక్సాఫీస్‌ను మరోసారి బద్దలు కొట్టించడం గ్యారంటీ అని తాజా అప్‌డేట్ చెప్పకనే చెప్పేస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్ కో ప్రొడ్యూస్ చేస్తోంది. కేజీఎఫ్ ఫేం రవి బస్రూర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## మిరాయి భామ కొరియన్ గాళ్‌గా మారితే.. ట్రెండింగ్‌లో రితికానాయక్ స్టిల్స్

అశోకవనంలో అర్జుణ కళ్యాణం సినిమాలో సెకండ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో మెరిసి తెలుగులో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది రితికా నాయక్. ఆ తర్వాత మిరాయి సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. ఈ బ్యూటీ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టింది. వీటిలో ఒకటి డ్యుయెట్ కాగా.. మరో సినిమా కొరియన్ కనకరాజు. ఇండో-కొరియన్ హార్రర్ కామెడీ నేపథ్యంలో వరున్ తేజ్ హీరోగా నటిస్తున్న చిత్రం కొరియన్ కనకరాజు.మేర్లపాక గాంధీ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీ ఆగస్టు 7న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ భామ రీసెంట్‌గా కొన్ని ఫోటోలను నెట్టింట దర్శనమిచ్చి అందరినీ మెస్మరైజ్ చేస్తోంది. వైబ్రాంట్ ఫ్లోరల్ స్కర్ట్, వైట్ షర్ట్ వేసుకున్న రితికా నాయక్ గోల్డెన్ కలర్ జ్యువెలరీతో తళుక్కున మెరుస్తూ కెమెరాకు ఫోజులిచ్చింది. మిరాయి బ్యూటీ కొరియన్ గర్ల్‌గా మారితే ఇలా ఉంటుందని చెప్పకనే చెబుతూ కుర్రకారు గుండెలను పిండేస్తుంది రితికానాయక్. చబ్బీచబ్బీగా క్యూట్ లుక్ స్టిల్స్ సోషల్ మీడియాలో రౌండప్ చేస్తున్నాయి.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613